# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 17, మే 2026 | 16 పేజీలు


## కేయూ కె-హబ్‌కు ప్రభుత్వ సంపూర్ణ మద్దతు



16లో

ఎడ్యుకేషన్ కేయూ ప్రభాతవార్త

కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రూసా 2.0 నోడల్‌అధికారి ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డితో కలిసి శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



2లో

# సరస్వతి అంత్య పుష్కరాల మహోత్సవానికి విచ్చేయండి..

### ఆహ్వాన పత్రిక అందించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

మహాదేవపూర్, ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఈనెల 21 నుండి అత్యంత వైభవంగా జరగనున్న సరస్వతి అంత్యపుష్కరాలకు హైదరాబాద్ లో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దనసరి సీతక్క, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వేముల శ్రీనివాస్ లకు దేవాదాయ ప్రిన్సి పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం హనుమంతరావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అంత్యపుష్కరాల ఆహ్వాన పత్రికను అందించారు.



భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో

# అధికారులు చర్యలు చేపట్టాలి..

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో సరస్వతి నది అంత్య పుష్కరాలు ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 1 వరకు కాళేశ్వరం దేవస్థానంలో ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ పుష్కరాలలో సుమారు 30 నుండి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల ఏర్పాట్లపై శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

2లో




### భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా

# సమన్వయంతో అధికారులు చర్యలు చేపట్టాలి...

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

సరస్వతి నది అంత్య పుష్కరాలు ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 1 వరకు కాళేశ్వరం దేవస్థానంలో ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ పుష్కరాలలో సుమారు 30 నుండి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ఏర్పాట్లపై శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... మే 21 ఉదయం 5:43 గంటలకు కాంచీ కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పుష్కర స్నానంతో ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అదే రోజు రాష్ట్ర గవర్నర్ కూడా పవిత్ర స్నానంలో పాల్గొననున్నారన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కాళేశ్వరం ఆలయం పరిసరాల్లో పారిశుద్ధం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఇటీవల విజయవంతంగా నిర్వహించిన మేడారం జాతర తరహాలో ఈ పుష్కరాలను నిర్వహించాలని అన్నారు. ప్రతి రోజు ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు పాల్గొని పుణ్యస్నానాలు చేయనున్నారని తెలిపారు. ఉదయం హోమాలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు



మాట్లాడుతూ భారీగా భక్తులు రానున్న నేపథ్యంలో పారిశుద్ధం, రవాణా, తాగునీరు, భద్రత, ప్రోటోకాల్ వంటి అన్ని అంశాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజ రామయ్యర్ మాట్లాడుతూ గతంలో 2012లో జరిగిన పుష్కరాలకు సుమారు 2 లక్షల మంది మాత్రమే హాజరయ్యారని, కానీ గత ఏడాది జరిగిన ఆది పుష్కరాలకు 40 లక్షల మంది భక్తులు వచ్చినట్లు తెలిపారు. ఈసారి పుష్కరాలలో ప్రతిరోజూ హోమాలు, హారతులు, తెప్పోత్సవం, పిండప్రదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రత్యేక మ్యూజియంను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రవాణా శాఖ తాత్కాలిక బస్ స్టేషన్లు, షటిల్ సేవలు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ద్వారా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, శుభ్రత చర్యలు చేపడుతోందన్నారు. వైద్యశాఖ వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య సదుపాయాలు అందించనుందని తెలిపారు పోలీసు శాఖ పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్, సీసీ కెమెరాలు, వాచ్ టవర్లు, భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్. ముకుం దరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, పంచాయతి రాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాల మహోత్సవానికి విచ్చేయండి..

### మంత్రులకు ఆహ్వాన పత్రిక అందించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

మహాదేవపూర్, మే 16, ప్రభాతవార్త





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఈనెల 21 నుండి అత్యంత వైభవంగా జరగనున్న సరస్వతి అంత్యపుష్కరాలకు హైదరాబాద్ లో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దనసరి సీతక్క, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వేముల శ్రీనివాస్ లకు దేవాదాయ ప్రిన్సి పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం హనుమంతరావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అంత్యపుష్కరాల ఆహ్వాన పత్రికను అందించారు. సరస్వతి అంత్య పుష్కరాలలో పవిత్ర పుణ్య స్నానాలు ఆచరించి శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కాళేశ్వ రం దేవస్థానం ఈఓ ఎస్ మహేష్, ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణింద్ర శర్మ, వేద పండితులు వైకుంఠపాండా తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య సేకరణ వేగవంతం చేయాలి

**కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిర్మల సమ్మ**

**మద్దతు ధర పొందేలా అధికారులు చర్యలు చేపట్టాలి.**

కాటారం, మే 16, ప్రభాతవార్త



వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వరి కొనుగోళ్లపై కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు తాము పండించిన పంటను అమ్ముకోవడంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా, ప్రతి వరి కొనుగోలు కేంద్రం (ఐకేపీ, పీఏసీఎస్) వద్ద సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. లారీల కొరత లేకుండా చూస్తూ, సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తొందరగా పంపేలా పీఏసీఎస్ వరి కొనుగోలు ఇంచార్జీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ధాన్యంలో తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలని చైర్‌పర్సన్ రైతులకు సూచించారు. రైతులు తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్లు ఉపయోగించి ధాన్యాన్ని శుభ్రం చేయాలని, తూర్పార పట్టి నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పూర్తి స్థాయిలో పొందాలంటే ధాన్యం బాగా ఆరబెట్టి కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జాడి బాపురావు, మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ, వ్యవసాయ విస్తరణ అధికారులు మోనిక, ఆస్మా, రాజయ్యతో పాటు మహేష్ తిరుపతి రావు, అంగోతు సుగుణ, గంట దేవదాస్, పీఏసీఎస్ సీఈఓ ఎడ్ల సతీష్ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్

భూపాలపల్లి టౌన్, మే 16, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు చొరవతో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5వ, 6వ వార్డులో నిరుపేద కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆహ్వానం మేరకు ఇంటి భూమి ముగ్గు పూజ కార్యక్రమాలలో మాజీ కౌన్సిలర్ ఉడత సరోజన రాయమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉడుత మహేందర్ పూజా కార్యక్రమాలలో పాల్గొని లబ్ధిదారుల ను శాలువాలతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు నాయకులు వెంకన్న, రఫిక్, ప్రవీణ్, రాము, సదిరాజ్, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు

# చీకటి పాలన అంతం చేస్తేనే మళ్లీ వెలుగులు వస్తయ్

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**

మల్హర్ రావు, మే 16, ప్రభాతవార్త

మండలంలోని రుద్రారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధుకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని పుట్ట మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియంతపాలన అంతం చేసి మంథని నియోజకవర్గంలో ప్రజాస్వామ్య పద్ధతిలో చీకటి పాలనకు చరమగీతం పలికి, తనకు ఈ ప్రాంత పేద బడుగు బలహీన వర్గాలకు సేవ చేసే అవకాశం కల్పించిన రోజునే ప్రజల ఆశీస్సులతో తన జన్మదినం గా జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మంథని మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును కల్పించి బహుజనులందరూ గొప్పవాళ్లుగా ఎదుగాలని సంకల్పించిన అంబేద్కర్ మరియు ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రుద్రారం ప్రజలు కాంగ్రెస్ పార్టీని ప్రస్తుత ఎమ్మెల్యేను ప్రేమిస్తున్నరే కానీ అటు నుంచి ప్రేమలేదని గ్రహించాలన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గ్రామంలో పది కోట్ల రూపాయలతో సబ్‌స్టేషన్‌లు, రోడ్లు వేసి ఎంతో అభివృద్ధి చేశామని, రుద్రారం వాసుల చిరకాల కోరికైన పాత రుద్రారం శంకరంపల్లి రోడ్డును పూర్తి చేశామన్నారు. కాంగ్రెస్ నాయకులకు బానిసత్వం తప్ప ప్రజాస్వామ్యం తెలువదని గమనించాలని, వాళ్ల జీవితాలు అంతేనని అన్నారు. రుద్రారం గ్రామప్రజలు ఎమ్మెల్యేకు గొప్ప అవకాశం ఇచ్చిండ్లని, 513ఓట్ల మెజార్టీ ఇస్తే ఇక్కడ తట్టెడు మట్టి పోయలేదని రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో చీకటి పాలనకు చరమగీత పాడి వెలుగులు నిండే రోజులు వస్తాయని ఆనాడు ప్రజా జన్మదిన వేడుకలను జరుపుకుందామని ఆయన పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# గృహహింస చట్టాలపై క్షేత్రస్థాయిలో అవగాహన రావాలి

సంగెం, ప్రభాతవార్త :




గృహహింస చట్టాలపై క్షేత్రస్థాయిలో అవగాహన రావాలని మై ఛాయిసెస్ ఫౌండేషన్ రాష్ట్ర కో.ఆర్డినేటర్ జన్ను క్రాంతి తెలిపారు. సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామంలో శనివారం మై చాయిసెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రాస్‌రూట్ స్టేక్ హోల్డర్స్ అనే అంశంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామసర్పంచ్ కరజుగుప్త గోపాల్ ఫౌండేషన్ రాష్ట్ర కో.ఆర్డినేటర్ జన్ను క్రాంతి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జన్ను క్రాంతి మాట్లాడుతూ.. నేటి సమాజంలో మానవ మనుగడ దైనందిన జీవితంలో ఎన్నో రకాలైన ఘటనలు ఉత్పన్నం అవుతున్నాయని, అందులో ముఖ్యంగా గృహహింస, మానవ అక్రమ రవాణా, వయస్సు నిమిత్తం లేని అత్యాచారాలు, బాల నేరాలు సమాజంలో ఎన్నో దుర్భరమైనటువంటి సంఘటనలు జరుగుతుండడంతో ఆందోళన కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూచట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, క్షేత్రస్థాయి నుంచి ప్రతి కుటుంబంలో గృహహింస వంటి సామాజిక చట్టాలపై అవగాహన కలిగి ఉండి వారిలో చైతన్యం వచ్చినప్పుడే సమాజంలో సురక్షితమైన వాతావరణం ఏర్పడుతుందని ఆయన అన్నారు. అందుకు విద్యావంతులు, మహిళా సంఘాలు, మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, మారుమూల గ్రామాల్లో సైతం విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లో వ్యక్తిగత భద్రత, లింగ, సమానత్వం అనేవి చాలా కీలకమని, ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కలిగినప్పుడే కుటుంబ వైవాహిక జీవితం సౌజన్యంగా సాగిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందుకు ప్రతి ఒక్కరూ గ్రామ స్థాయి నుంచి కలిగి కట్టుగా ఐక్యతతో కలిసి పనిచేసినప్పుడే సాధ్యపడుతుందని ఆయన తెలిపారు. సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ ...చట్టాలపై అవగాహన కల్పిస్తున్న మై ఛాయిస్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఫౌండేషన్ సహకారంతో గ్రామాన్ని సురక్షిత ప్రాంతంగా మార్చడానికి తమవంతు మా మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని గ్రామాన్ని సురక్షిత వాతావరణంగా మారుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మై ఛాయిసెస్ ఫీల్డ్ ట్రైనర్ జన్ను మహంతి, స్థానిక ఉపసర్పంచ్ సోలగుడి ప్రమోద్, వార్డు మెంబర్ ఇటికాల రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ బుర్ర సుమలత, నాయకులు, రంగరాజు, మహేష్‌చంద్ర, హంస అశోక్, పద్మ, నాంపల్లి రాంబాబు, తదితర మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌పై కూలిన చెట్టు తప్పిన ప్రమాదం



నర్సంపేట, మే 16, ప్రభాతవార్త

నర్సంపేట వరంగల్ ప్రధాన రహదారి లక్నెపల్లి సమీపంలో అకస్మాత్తుగా చెట్టు అంబులెన్స్‌పై కూలిన ఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. నర్సంపేట నుంచి అంబులెన్స్‌లో ఓ పేషెంట్‌ను వరంగల్‌కు తరలిస్తుండగా బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల దాటగానే అకస్మాత్తుగా చెట్టు అంబులెన్స్‌పై పడింది. దీంతో అంబులెన్స్‌లో ఉన్న పేషెంట్ల తాలుకు వ్యక్తి, డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న లక్నెపల్లి గ్రామ సర్పంచ్ భర్త అశోక్, కాంగ్రెస్ నాయకుడు కత్తిరాజు, మరికొంత మంది గ్రామస్తులు వెంటనే జేసీబీతో అంబులెన్స్‌పై నుండి చెట్టును తొలగించి ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో ప్రధాన రహదారి అయినందున ఇరువైపుల భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. అంబులెన్స్‌లో ఉన్న పేషెంట్ దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన వారని గాయాలపాలైన వారిని వెంటనే మరో అంబులెన్స్‌లో వరంగల్‌కు తరలించారు.

## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలి



నర్సంపేట,మే 16,ప్రభాతవార్త

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాల ఆరో రోజు కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో కొనసాగుతోంది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ డిపార్ట్మెంట్ హెడ్ డా.వి.పూర్ణచందర్ సమన్వయకర్త వ్యవహరించారు.శనివారం కార్యక్రమం కృత్రిమ మేధస్సు అవగాహన మరియు ఆవిష్కరణ అనే ప్రధాన అంశంపై నిర్వహించబడింది.విద్యా రంగంలో కృత్రిమ మేధస్సు-ఆ౹ాాఐనియ్ో్ఞచి+ ధునిక సాంకేతిక సమన్వయం మరియు అంతర్లీన ప్రమాదాల సమతుల్యత అనే అంశంపై పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్), హనుమకొండ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ డి.సురేష్ బాబు ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని,ఏఐ భవిష్యత్ ప్రపంచాన్ని మలిచే శక్తిగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులు కొత్త ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని సూచించారు.మెషిన్ లెర్నింగ్,డీప్ లెర్నింగ్,డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై యువత అవగాహన పెంపొందించుకోవాలి.ఏఐ అనేది కేవలం టెక్నాలజీ మాత్రమే కాదు, భవి ష్యత్ ఉద్యోగ అవకాశాలకు మార్గదర్శకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డా.కందల సత్యనారాయణ, ప్రజాపాలన సమన్వయకర్త ఎస్.కమలాకర్,అధ్యాపకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లారీలనుపంపి ధాన్యం మిల్లులకు తరలించాలని వినతి

నర్మెట, మే 16 ప్రభాతవార్త :

నర్మెట మండలకేంద్రంలోని కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేసిన ధాన్యంనిలువలు పేరుకపోతున్నాయని, లారీలను పంపించి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని నర్మెట సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్ అన్నారు. లారీలు సకాలంలో రానందున రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎండలు మండిపోతుండగా వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిఆర్‌డిఏ కు ఆయన శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి



ఖానాపురం,మే 16,ప్రభాతవార్త

దోమల నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ జ్యోతి అన్నారు.శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం,దోమల నివారణ,దోమలను నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మే 16న ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో ప్రజల్లో వర్షాకాలానికి ముందే దోమలు వ్యాధుల పట్ల చైతన్యం కల్పించడానికి పలు కార్యక్రమాలు చేయబడుతుందన్నారు.డెంగ్యూ వ్యాధి ప్రధానంగా నీరు నిలువ ఉన్న నీటిలో సంతానోత్పత్తి చేసే ఈడిస్ ఈజిప్ట్ దోమ ద్వారా వ్యాపించే ఒక వైరల్ ఇన్ఫెక్షన్ అని వర్షాకాలంలో తేమతో కూడిన నేలల్లో కేసులు గణనీయంగా పెరుగుతాయని,వ్యాధి ప్రబలకుండా నివారించడానికి ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి,నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని,హేమలత,సబిత,ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస్ చారి,వైద్య సిబ్బంది భాస్కర్, పరోషిని, విజయరాణి, వినోద,జ్యోతి,రమాదేవి,ప్రతిభ,హరికిషన్,సదానందం పాల్గొన్నారు.

## నూతన సైడ్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన సర్పంచ్



ఖానాపురం,మే 16,ప్రభాతవార్త

మండల కేంద్రంలో నూతన సైడ్ డ్రైనేజ్ పనులను సర్పంచ్ దాసరి రమేష్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధుల నుండి నూతన సైడ్ డ్రైనేజ్ పనులను హనుమాన్ వీధిలో చేపడుతున్నట్లు తెలిపారు.రోడ్ల పైన నీరు నిలవకుండా గ్రామస్తులకు ఇబ్బంది కలగకుండా,అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సైడ్ డ్రైనేజ్ చేపడుతున్నట్లు తెలిపారు.దయచేసి గ్రామస్తులు కూడా గ్రామపంచాయతీ పర్మిషన్‌తోనే ర్యాంపులు కట్టాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.గ్రామస్తులందరూ కూడా గ్రామ అభివృద్ధి కోసం తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు,వార్డు సభ్యులు పల్నాటి నిర్మల, కందుల రమ,శాఖమూరి ముఖేష్, గుండ్లపల్లి విజయ్,వేములపల్లి వెంకట ప్రసాద్ రావు,చలిగంటి మల్లికార్జున్,ఈలపొంగు కొమురమ్మ,మహమ్మద్ అజహర్,గుండ్లపల్లి మంజుల,నాయకులు మచ్చిక అశోక్, డెంకల వెంకటేశ్వర్లు, రాగం సతీష్, కామిశెట్టి సుధీర్, భూక్య నవీన్,తోటకూరి రాజు,మర్రి రామస్వామి,నూనెల కుమారస్వామి, నరహరి,పల్నాటి శ్రీను,కందుల సాంబయ్య, ఒర్సు రవి పాల్గొన్నారు.






## పెట్రోల్ డీజిల్ సిఎన్జి గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి




నర్సంపేట,మే 16,ప్రభాతవార్త

పెంచిన పెట్రోల్ డీజిల్ సిఎన్జి గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఒక్కపెల్లి రమేష్ డిమాండ్ చేశారు.శనివారం సిపిఐ సీనియర్ నాయకులు ఇల్లందుల సాంబయ్య అధ్యక్షతన స్థానిక బస్టాండ్ సెంటర్లో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంకి ముఖ్య అతిథిగా హాజరై రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే వంటగ్యాస్ ధరల వల్ల ప్రజలు ఇబ్బందులు పాలు అవుతున్నారని దీనికి తోడు పెట్రోల్ డీజిల్ లీటర్ కు మూడు రూపాయలు పెంచడం సరికాదని వెంటనే తగ్గించాలని అన్నారు.కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ మోడీ సర్కార్ ధరలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినంక ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందన్నారు.దీన్ని వెంటనే ఆపకపోతే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్తామని అన్నారు.ఏఐటిసి జిల్లా నాయకులు గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం వల్ల ప్రత్యక్షంగా టు వీలర్ ఆటో కార్మికులపై పెను భారం పడుతుందని దీనివలన నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులపై పెను భారం పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జే. రమేష్,గుంటూరు కుమారస్వామి, జి.విజయ్, కే.సాంబయ్య, స్థానిక ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత



చెన్నారావుపేట,మే 16,ప్రభాతవార్త

డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు.శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.డెంగ్యూ నివారణ సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అన్నారు.ప్రతి మంగళవారం తమ ఇంటి పరిసరాలలో తనఖీ నిర్వహించి నీటి నిల్వలను శుభ్రం చేసి మూతలతో కప్పుకోవాలని సూచించారు.అవసరం లేని వస్తువులను బోర్లించి ఉంచాలన్నారు.ప్రధానంగా ఇంటి చుట్టూ ఉన్న మురికి గుంతలను పుడ్చాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సబ్ సెంటర్లలో ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య,హెల్త్ సూపర్ వైజర్ రామెల్, సిబ్బంది శివాజీ, వెంకట్ రెడ్డి,లింగమూర్తి,సురేందర్,ల్యాబ్ టెక్నీషియన్ సంజయ్ పాల్గొన్నారు.

## ఉడతలపల్లి గ్రామంలో బెల్ట్ షాపులు నిషేధం.....

చండూరు రూరల్,మే16,ప్రభాతవార్త:

ఉడుతలపల్లి గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తూ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేశారు.శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచ్ కావలి శివాని సురేష్ మాట్లాడుతూ మద్యం వ్యసనంతో ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా,మానసికంగా దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.బెల్ట్ షాపుల నిర్మూలనకు గ్రామస్తులంతా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్,గ్రామ ఉపసర్పంచ్ శిలుముల రజిత రమేష్,వార్డు సభ్యులు బుషిపాక సరిత శంకర్,గంట అరవింద్,కావలి అశోక్,బుషిపాక.వీర ప్రకాష్ నారాయణ పాల్గొన్నారు.




## ఫెర్టిలైజర్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**నూతన జిల్లా అధ్యక్షుడిగా కట్కం అశోక్, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల రాజు**

**డీలర్ల సమస్యలపై ముందుండి పోరాడాలి**

**రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు**

భూపాలపల్లి టౌన్, మే 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని టిపిఆర్ ఫంక్షన్ హాలులో జిల్లా గౌరవ అధ్యక్షులుగా యాంసాని వెంకటేశ్వర్లు, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా కట్కం అశోక్, ఉపాధ్యక్షులుగా నలిగేటి సతీష్, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల రాజు, కోశాధికారిగా కందునూరి శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా తొగరి శ్రీనివాస్, తడకల జగదీష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఒల్లాల రాంబాబు, కార్యదర్శిగా లింగంపల్లి తిరుపతి, సహాయ కార్యదర్శిగా లింగంపల్లి బాబురావులతోపాటు మరో 22 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ జిల్లాలోని ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని, జిల్లాలో డీలర్లకు ఏవైనా సమస్యలు ఎదురైనట్లయితే ముందుండి పోరాడాలని సూచించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేపించారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు, డీలర్లు, మరియు జిల్లా వ్యవసాయ అధికారులు, అన్ని కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బండి భగీరథుని తక్షణ అరెస్ట్ కోరుతూ ఏఐఎస్ఏ నాయకుల నిరసన

కాటారం, మే 16, ప్రభాతవార్త

ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి బి. సుజాత, అధ్యక్షురాలు బుర్ర స్వాతి ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో బండి భగీరథ్ ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలిపై జరిగిన అన్యాయం తెలుసుకున్నప్పటికీ, పనిలో వైఫల్యం చూపిస్తున్న ప్పటికీ పోలీసుల నిర్లక్ష్యం ఉందని ఆరోపించారు. ఈ విషయం పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.



# గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

**నార్కోటిక్ జాగిలాలతో భూపాలపల్లిలో విస్తృత తనిఖీలు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లాలో గంజాయి సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా ఈగల్ టీం సిబ్బంది నార్కోటిక్ జాగిలాల (స్నిఫర్ డాగ్స్) సహాయంతో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఆపరేషన్ ఆర్ఐ కాశీరాం పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో భూపాలపల్లి పట్టణంలోని పలు పాన్ షాప్‌లు, కిరాణా దుకాణాలు, బస్టాండ్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ..సమాజానికి పట్టిన పీడగా మారిన మత్తు పదార్థాల నిర్మూలనకు నిరంతరం నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు. అందులో భాగంగానే అనుమానాస్పద ప్రాంతాలు, వ్యాపార సంస్థల్లో నార్కోటిక్ జాగిలాలతో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ఎస్పీ హితవు పలికారు. గంజాయి మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక అనర్థాలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలకు, విద్యార్థులకు, యువతకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా వ్యక్తులు గానీ, వ్యాపార సంస్థలు గానీ గంజాయి వంటి నిషేధిత పదార్థాలను నిల్వ ఉంచినా, విక్రయించినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు డయల్100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల రహిత సమాజ స్థాపన, ప్రజా భద్రత సాధ్యమవుతుందని అధికారులు ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

# ఇంటి పరిసరాల శుభ్రతతో డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ

కాటారం, మే 16, ప్రభాతవార్త



జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక ప్రజలకు డెంగ్యూ నివారణను గురించి వివరణాత్మకంగా తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజిప్ట్ అనే దోమలతో మానవులను కుట్టినప్పుడు సంక్రమిస్తుందని, ఇది చికెన్ గున్యా కన్నా ఎక్కువగా శక్తిని తగ్గించే విధంగా ఉంటుంది అని డాక్టర్ మోనిక చెప్పారు. డెంగ్యూ వచ్చినప్పుడు తీవ్రమైన జ్వరం, శరీరంపై ఎర్రటి దద్దుర్లు, చర్మం నుండి రక్తస్రావం, తీవ్రమైన తలనొప్పి, కండరాలు మరియు జాయింట్ల నొప్పులు, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ లక్షణాలు కనిపించినప్పుడల్లా సకాలంలో దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని లేదా ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి రక్తపరీక్షలు చేయించుకోవవలసిన అవసరం ఉందని హెచ్చరించారు. రక్తపరీక్ష ఫలితాలపై ఆధారంగా తగిన వైద్యసేవలు, అబ్జర్వేషన్ అవసరమై ఉంటే ఆసుపత్రిలో చేరవేతన సూచనలు ఇవ్వబడతాయని వివరించారు. డెంగ్యూ వ్యాప్తి నివారించడానికి ప్రజలు కలిసి బాధ్యతాయుతంగా ఉండాలని డాక్టర్ మోనిక సూచించారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టుపక్కల నిల్వ నీటిని తొలగించాలని, నిల్వలు లేకుండా పడి ఉన్న గుంతలను మట్టితో పూడ్చి పెట్టి నీరు పారే విధంగా డ్రైనేజీలు ఏర్పాటు చేయాలన్నారు. వాడిన ప్లాస్టిక్ కప్పులు, టైర్లు, కొబ్బరి బొండాలు వంటి వస్తువులను ఇంటి పరిసరాల్లో చూడకుండా, సేపుకైతే ముక్కలుగా చేసి చెత్తకుండిలో వేసుకోవాలన్నారు. నీటి నిల్వ అయ్యే పాత్రలు నిరుపయోగం అయితే ఎత్తేసి లేదా మూతపెట్టి ఉంచాలన్నారు. కిటికీలు, బల్రేమ్‌లు తెరిచినట్లైతే జల్లులు (మేషీ) పెట్టి దోమలు లోపలికి రాకుండా చూడగలుగాలన్నారు. దోమల నివారణకు వేపాకు పొగ వాడటం వంటి సంప్రదాయ విధానాలు ఉపయోగపడతాయని సూచించారు. పగటిపూట బయటకు ఉన్నప్పుడు పొడుగు చొక్కాలు, ప్యాంట్లు ధరించడం, పాదాలకు బూట్లు పెట్టడం మరియు బియాబోతున్న పిల్లలపై దుస్తులు కప్పివేయడం ద్వారా కుట్టను తగ్గించుకోవచ్చని చెప్పారు. ప్రతీ శుక్రవారం, మంగళవారం డ్రై డే పాటిస్తూ సమూహంగా చేయడం ద్వారా దోమల పెరుగుదల ఆపవచ్చని సూచించారు. డెంగ్యూ వ్యాధిని కలిగించే దోమలు ఎక్కువ దూరం ప్రయాణించకపోవడంతో ఒకే ఇంట్లో చాల మందికి ఒకేసారి వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందని వైద్యశిబిరం వెల్లడించింది. అందుకే ఇంటి పరిసర పరిశుభ్రతపై ప్రతి కుటుంబం శ్రద్ధ వహించాలన్నారు. అవగాహనా కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక ర్యాలీని నడిపించారు. కార్యక్రమంలో మహిళా హెల్త్ సూపర్వైజర్ సరళ, మహిళా హెల్త్ అసిస్టెంట్లు సరోజన, శ్యామల, ఫార్మాసిస్టు రసియా, ఆశా కార్యకర్తలు పద్మలత, సమ్మక్క, స్థానిక వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల పట్ల కేంద్రం నిర్లక్ష్యం

**కాటారంలో పనులను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు**

**పనుల వద్ద కనీస వసతులు కల్పించడంలో వైఫల్యం**

**గాంధీ పేరు తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపాటు**

కాటారం, మే 16, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, పనుల వద్ద కూలీలకు కనీస వసతులు కల్పించడంలో ఘోరంగా విఫలమైందని టీపీసీసీ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంగోతు సుగుణ, కాటారం ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల తీవ్రంగా ఆరోపించారు. కాటారంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వారు శనివారం స్వయంగా సందర్శించారు. పనుల్లో పాల్గొంటున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ పనుల వద్ద నీడ సౌకర్యం, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస వైద్యం కోసం ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వంటి ఎలాంటి కనీస సౌకర్యాలు కల్పించడం లేదని కూలీలు ఆరోపించారు. కూలీల సమస్యలపై స్పందించిన నేతలు వెంటనే మండల ఏపీఓ వెంకన్నతో ఫోన్ ద్వారా మాట్లాడారు. క్షేత్రస్థాయిలో కూలీలు ఎదుర్కొంటున్న తాగునీరు, నీడ వంటి కనీస వసతుల కొరతను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ పనుల వద్ద వెంటనే అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, లేనిపక్షంలో కూలీల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అధికారులను హెచ్చరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... గత కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి గ్రామీణ పేదలను ఆదుకుంటే, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని విమర్శించారు. విబిజి రామ్ జి చట్టంగా మార్చిన కేంద్రం, ఈ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించి, కూలీలకు ఉపాధి హక్కు లేకుండా చేయాలని చూస్తోందని మండిపడ్డారు. పేదల పొట్టగొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వ వైఖరి ఉందని వారు ఆరోపించారు. కార్యక్రమంలో తమ సమస్యలను ప్రజాప్రతినిధులకు వివరించిన వారిలో కూలీలు జోడు రాజన్న, సత్యం, వెంకటయ్య, మల్లయ్యతో పాటు పలువురు స్థానిక ఉపాధి హామీ కూలీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# డీఎం అండ్ హెచ్ఓ ఆదేశాలకే తూట్లు..!

- కార్ల అడ్డాగా మార్చిన పల్లె దవాఖాన..!!

- యథేచ్ఛగా పార్కింగ్.. నిమ్మకు నీరెత్తిన వైద్యశాఖ

**బచ్చన్నపేట, మే 16 (ప్రభాతవార్త) :**

బచ్చన్నపేట-1 పల్లె దవాఖాన వ్యవహారం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎం అండ్ హెచ్‌వో) డా. కె.మల్లికార్జునరావు స్వయంగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎవరూ పట్టించుకోని పరిస్థితి నెలకొంది. నిర్మాణపనులు జరగాల్సిన పల్లె దవాఖాన ప్రాంగణం ఇప్పటికీ కార్ల పార్కింగ్ కేంద్రంగానే కొనసాగుతుండటంపై స్థానికులు మండిపడుతున్నారు. ఇటీవల పల్లె దవాఖాన స్థలాన్ని వాహనాల పార్కింగ్‌కోసం వినియోగిస్తున్నారంటూ మీడియాలో కథనాలు వెలువడడంతో స్పందించిన డీఎం అండ్ హెచ్‌వో, వెంటనే పార్కింగ్‌ను నిలిపివేసి నిర్మాణ పనులకు



ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. కానీ... ఆ ఆదేశాలు ఫైళ్లకే పరిమితమయ్యాయని ప్రస్తుతం కనిపిస్తున్న దృశ్యాలే చెబుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ ఆరోగ్యసేవల కోసం కేటాయించిన స్థలం కార్లషెడ్డుగా మారినా అధికారులు మౌనం వీడకపోవడం వెనుక కారణాలేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. డీఎం అండ్ హెచ్‌వో ఆదేశాలకే విలువ లేకపోతే సామాన్య ప్రజల సమస్యలను ఎవరు పట్టించుకుంటారని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టాల్సిన ఆరు ఆరోగ్య ఉపకేంద్రాల పనులు ఇప్పటికే నత్తనడకన సాగుతున్నాయని, పైగా ప్రాంగణం మొత్తం వాహనాలతో నిండిపోవడంవల్ల పనులు మరింత ఆలస్యమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మిస్తున్న పల్లె దవాఖానను కాపాడాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రంగంలోకి దిగి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, పల్లె దవాఖాన ప్రాంగణాన్ని వెంటనే ఖాళీచేయించి నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వైభవోపేతంగా శని జయంతి

**కొడకండ్ల, మే 16 (ప్రభాతవార్త) :**

భక్తులకు కొంగుబంగారమైన కొడకండ్ల మండలకేంద్రంలోని శనైశ్చర ఆలయంలో శనివారం శని జయంతి ఉత్సవాలు వేడుకగా జరిగాయి. ప్రతీసంవత్సరం వైశాఖమాస అమావాస్య రోజున శనైశ్చరస్వామి జయంతిని జరుపుకుంటారు. అర్చకస్వాములు తెల్లవారుజామున 4గంటల నుండి శని విగ్రహానికి నువ్వులనూనెతో అభిషేకం, మూలమంత్ర హోమం నిర్వహించారు. శనిగ్రహ దోషనివారణకై చుట్టుపక్కల జిల్లాల నుండి పెద్దఎత్తున భక్తులువచ్చి నువ్వులనూనెతో అభిషేకాలు, మూలమంత్ర హోమాలు చేసుకున్నారు. ప్రధాన అర్చకుడు పిండిపోలు నాగ దక్షిణామూర్తి మాట్లాడుతూ ఈసారి శనైశ్చర జయంతి అమావాస్య రోజునరావడం చాలాఅరుదుగా జరుగుతుందని ఈరోజు శనిగ్రహ దోష నివారణకు నువ్వులనూనెతో అభిషేకాలు, మూలమంత్ర హోమాలు చేసుకున్నట్లైతే వందరెట్లు ఫలితం ఉంటుందన్నారు. ఈ క్షేత్రంలో ప్రతీశనివారం, శనిత్రయోదశి, అమావాస్య రోజుల్లో విశేష పూజలు జరుగుతాయని తెలిపారు. ఇక్కడ పూజలు చేసుకున్న ఎంతోమందికి వివాహం, సంతానం, ఉద్యోగం, అనారోగ్య సమస్యలు తీరడం, ఆర్థిక ఇబ్బందులు తొలగిపోవడం, రానిబాకీల



సమస్యలు తీరుతాయన్నారు. అదేనమ్మకంతో భక్తులు చుట్టుపక్కల జిల్లాల నుండే కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాలనుండి ఈ క్షేత్రానికి వస్తారని వివరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున స్థానిక భక్తులే కాకుండా చుట్టుపక్కల జిల్లాలనుండి కూడా పెద్దఎత్తున పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ దంపతులు దూలం సతీష్ మమతలు, వేద పండితుడు పిండిపోలు మోర్యశర్మ, పేరం రాము, జ్ఞానేశ్వరచారి, ఎరుకల సమ్మయ్య, దూలంనవీన్, తదితరులు పాల్గొన్నారు.

# లారీ, కారు ఎదురెదురుగా ఢీ..

**ముగ్గురికి తీవ్ర గాయాలు..**

**. జాతీయ రహదారి నస్తూర్ పల్లి క్రాస్ వద్ద ప్రమాదం..**

**క్షతగాత్రులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలింపు...**

**కాటారం, మే 16, (ప్రభాతవార్త)**

జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నస్తూర్ పల్లి క్రాస్ సమీపంలో లారీ, కారు ముఖాముఖి ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన సబ్బిడి సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కిరణ్ లు కారులో కాళేశ్వరం వైపు ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో





మహాదేవపూర్ నుండి వరంగల్ వైపు ఇసుక లోడుతో వెళ్తున్న ఒక లారీ, నస్తూర్ పల్లి క్రాస్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న వీరి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా అదుపు తప్పి రహదారి పక్కకు దూసుకెళ్లింది. కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతినడంతో అందులో ప్రయాణిస్తున్న సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కిరణ్ లకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. ప్రమాదంపై సమాచారం అందుకున్న ఎస్సై కోడూరి రాజశేఖర్ వెంటనే సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు స్థానికుల సహాయంతో క్షతగాత్రులను కారులో నుండి బయటకు తీసి, చికిత్స నిమిత్తం మొదట మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారికి ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవంపై అవగాహన ర్యాలీ

**మర్రిగూడ, మే16, (ప్రభాతవార్త):**

జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని మర్రిగూడలో జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య సిబ్బంది డెంగ్యూ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు ఈ సందర్భంగా వైద్యాధికారి సూచించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగానిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

జాతీయ డెంగ్యూ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డా.కల్యాణ్ చక్రవర్తి, దేవరకొండ ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాహుల్, వైద్యులు దీప్, కృష్ణకుమారి, నగేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శాలిని, డాక్టర్ దీపక్, సూపర్వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశాలు, త దితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు - జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటయ్య



**తరిగొప్పుల, మే 16 (ప్రభాతవార్త) :**

రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, పండించిన నాణ్యమైన ధాన్యాన్ని చివరిగింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకటయ్య అన్నారు. తరిగొప్పుల మండలపరిధిలో పలుగ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాలను ఎంపీడీఓ అలేటి దేవేందర్‌రెడ్డితో కలిసి ఆయన శనివారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు తీసుకవచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసిన వెంటవెంటనే నిర్వాహక బాధ్యులు గోదాంలకు తరలించాలన్నారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వంఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అకాలవర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా గోదాముల్లో నిల్వచేసి, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తూకంవేసిన ధాన్యం బస్తాలను, లారీలద్వారా తరలించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా కొనుగోలు, దిగుమతిని వేగవంతంగా గోదాంలకు లారీలను తరలించాలని సంబంధిత ఐకేపి సెంటర్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటించండి.. - మండల వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి



**నర్మెట, మే 16 (ప్రభాతవార్త) :**

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి కాలానుగుణంగా వచ్చే వ్యాధులను అరికట్టాలని నర్మెట మండల వైద్యాధికారి సిద్దార్థ రెడ్డి తెలిపారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్మెట మండలకేంద్రంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వ్యాప్తిని నివారించాలని, పరిశుభ్రతపాటించాలని, ఇళ్లల్లో దోమతెరలు వాడాలన్నారు. ఖాళీస్థలాలలో ఇండ్లకు పరిసర ప్రాంతాలలో పిచ్చిమొక్కలను తొలగించాలని, వర్షాకాలం రానున్నందున ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి గోపగోని శ్రీధర్‌గౌడ్, సిహెచ్ఓ జైపాల్‌రెడ్డి, సూపర్వైజర్లు శ్రీనివాస్, ఆరే భాగ్య, పద్మావతి, ఏఎన్ఎంలు సుల్తానా, కరుణ, ఆశలు, ప్రజలు పాల్గొన్నారు.

## మహా అన్నప్రసాద వితరణ

**బచ్చన్నపేట, మే 16 (ప్రభాతవార్త) :**



బచ్చన్నపేట మండలకేంద్రంలో ఆర్యవైశ్య భవనం వద్ద వ్యలిగిల్ల దంపతులు పులిగిల్ల నర్సయ్య - రేణుకమ్మ జ్ఞాపకార్థం మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు నిర్వహించారు. మహా అన్నదానంకు బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు, కుటుంబ సభ్యులు తమ తల్లిదండ్రుల స్మారకార్థంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు పులిగిల్ల కనకయ్య, పులిగిళ్ళ శివకుమార్, పలువురు వైశ్యసంఘం సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రారంభం

**.జూన్ 25 నుంచి ఇంటింటి గుర్తింపు.**

**అక్టోబర్ 1న తుది జాబితా విడుదల.**




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియ ప్రారంభమైనట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని బి ఆర్ కే ఆర్ భవన్ లో అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో దృశ్య మాధ్యమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటింటి గుర్తింపు కార్యక్రమం జూన్ 25 నుంచి జూలై 24 వరకు కొనసాగుతుందని చెప్పారు. ముసాయిదా ఓటర్ల జాబితాను జూలై 31న విడుదల చేస్తామని, అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణ ఆగస్టు 30 వరకు ఉంటుందని వెల్లడించారు. సెప్టెంబర్ 28 వరకు విచారణలు, పరిష్కార ప్రక్రియ కొనసాగి, అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల కానుందని తెలిపారు.

### ప్రతి ఇంటికి మూడుసార్లు అధికారులు.

బూత్ స్థాయి అధికారులు ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి గుర్తింపు పత్రాలను అందజేసి, వాటిని పూరించడంలో సహాయం చేస్తారని తెలిపారు. ప్రతి ఇంటిని కనీసం మూడుసార్లు సందర్శించాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఓటర్లు తమ వివరాలను స్వయంగా కూడా ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చని వెల్లడించారు. ఇందుకోసం ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ అందుబాటులో ఉందన్నారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1950ను సంప్రదించవచ్చని తెలిపారు.



### పత్రాల సమర్పణకు ప్రత్యేక నిబంధనలు.

జనన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు ప్రత్యేక నిబంధనలు అమలు చేయనున్నట్లు తెలిపారు. 01071987కు ముందు జన్మించిన వారికి స్వీయ ధృవీకరణ సరిపోతుంది. .. 01071987 నుంచి 02122004 మధ్య జన్మించిన వారు తల్లి లేదా తండ్రి ధృవీకరణ పత్రం సమర్పించాలి. .. 02122004 తర్వాత జన్మించిన వారు తల్లి, తండ్రి ఇద్దరి ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రం, ఆధార్, ప్రభుత్వ గుర్తింపు పత్రాలు తదితరాలను అంగీకరిస్తామని తెలిపారు.

### రాష్ట్రంలో 3.39 కోట్ల ఓటర్లు.

ప్రస్తుతం తెలంగాణలో మొత్తం 3,39,24,664 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. ఇందులో 1.68 కోట్ల మంది పురుషులు, 1.71 కోట్ల మంది మహిళలు ఉన్నారని తెలిపారు. 18 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువ ఓటర్లు 8.18 లక్షలు కాగా, 85 ఏళ్ల పైబడిన వృద్ధ ఓటర్లు 2.09 లక్షలు ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 35,985 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అందులో గ్రామీణ ప్రాంతాల్లో 21,157, పట్టణ ప్రాంతాల్లో 14,750 కేంద్రాలు ఉన్నాయని వివరించారు.

### 64 శాతం ఓటర్ల గుర్తింపు పూర్తి.

ప్రస్తుతం రాష్ట్రంలోని 2.18 కోట్ల మంది ఓటర్ల గుర్తింపు పూర్తయిందని, ఇది మొత్తం ఓటర్లలో 64.38 శాతమని సీఈఓ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక సవరణ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర రెడ్డి, అదనపు కార్యదర్శి శంకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ విద్యార్థులకు కార్పొరేట్ విద్య అవకాశం

### ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు ప్రతిష్ఠాత్మక ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించే"బెస్ట్ అందుబాటులో ఉన్న పాఠశాలల పథకం" కింద ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కొమురయ్య తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి 1వ తరగతి, 5వ తరగతుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు 1వ తరగతికి 20 సీట్లు, 5వ తరగతికి 22 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు మే 15 నుంచి జూన్ 6 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు.

### ఎంపిక చేసిన పాఠశాలలు...

ఆదర్శ ఉన్నత పాఠశాల, కమలాపురం .. సాధన ఉన్నత పాఠశాల, ములుగు .. శ్రీ అరవింద విద్యా మందిర్ ఉన్నత పాఠశాల, ములుగు .. సన్ రైజర్స్ ఉన్నత పాఠశాల, ములుగుఈ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్య అందించబడుతుందని, కొన్ని పాఠశాలల్లో వసతి సౌకర్యం కూడా కల్పిస్తారని తెలిపారు.

### అర్హతలు ఇవే...

ఒక కుటుంబం నుంచి ఒక విద్యార్థి మాత్రమే ఈ పథకానికి అర్హుడని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు. 1వ తరగతికి దరఖాస్తు చేసే విద్యార్థులు 01062020 నుంచి 3006 2021 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. 5వ తరగతికి దరఖాస్తు చేసే విద్యార్థులు 4వ తరగతి చదివిన ధ్రువపత్రం సమర్పించాలన్నారు.

### సమర్పించాల్సిన పత్రాలు...

జనన ధ్రువీకరణ పత్రం .. రేషన్ కార్డు లేదా ఆధార్ ప్రతులు .. కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాలు .. మూడు రంగు ఫోటోలు .. గత విద్యా సంవత్సరపు మార్కుల జాబితా ప్రతులుదరఖాస్తు ఫారాలు ములుగు జిల్లా సంక్షేమ భవనంలోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 6 సాయంత్రం 4 గంటలలోపు కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

## వరదల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ కి ఏర్పాట్లు

### ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో వెంకటేష్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** సోమవారం ములుగు జిల్లాలో నిర్వహించనున్న వరదల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ఏర్పాట్లను శనివారం ఆర్డీవో వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వివేకానంద కాలనీ, కృష్ణన్ కాలనీ, పల్సాబ్‌పల్లి, ములుగు ప్రాంతాల్లో చేపట్టనున్న వాస్తవిక వరద మాక్ డ్రిల్‌కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటేష్ మాట్లాడుతూ మాక్ డ్రిల్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు, సీపీఓ ప్రకాష్ జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అప్పలనాయుడు, డిఎంహెచ్వో గోపాలరావు, మత్స్యశాఖ అధికారి సాల్మన్ రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ములుగు వార్త

## మే 20న మెడికల్ షాపులు బంద్

**ఆన్లైన్ అమ్మకాలను నిలిపివేయాలి.**



**మంగపేట మే16, ప్రభాతవార్త.** మంగపేట మండలర్లు మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 20 మే 2026న దేశవ్యాప్తంగా జరగనున్న బందు గురించి మండల తహసీల్దార్ రవీందర్, మంగపేట ఎస్సై శ్రీకాంత్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆన్లైన్లో మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ దేశంలో నెలకొన్న పలు అంశాలపై నిరసనగా ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్, డ్రగ్గిస్ట్ (ఏఐఓసిడి) ఈ బందుకు పిలుపు నిచ్చాయి. దీంతో దేశవ్యాప్తంగా 12.40 లక్షలకు పైగా మందుల దుకాణాలు మూతబడునున్నాయి. ఈ కార్యక్రమంలో మంగపేట మండలం మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, సెక్రటరీ సామల సాంబ శివరావు, కోశాధికారి శ్రీనివాసరెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మంగపేటలో టీ జీ వెంకటేష్ జన్మదినోత్సవ వేడుకలు.

**ఆలయంలో ప్రత్యేక పూజలు,,**



**మంగపేట మే16, ప్రభాతవార్త.** మండలం కమలాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో, ప్రముఖ పారిశ్రామికవేత్త, టీ జీ వీ గ్రూప్ చైర్మన్, ఆర్యవైశ్య నాయకులు, సంఘ సేవకులు, మాజీ రాజ్యసభ సభ్యులు టీ జీ వెంకటేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగపేట శివాలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కస్తూరిబా అనాథ ఆశ్రమంలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా టీ జీ వెంకటేష్ సమాజ సేవలో ఆర్యవైశ్యుల అభివృద్ధిలో చేసిన సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధంశెట్టి వైకుంఠం ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంతుల కృష్ణమూర్తి పాల్గొన్నారు. అలాగే పెద్దలు నెరేళ్ల బతకయ్య , మాడిశెట్టి కృష్ణమూర్తి, సిద్ధంశెట్టి ఆనందం , సిద్ధంశెట్టి వెంకటేశ్వర్లు, సిద్ధంశెట్టి శ్రీను , గర్లపాటి సతీష్, గార్లపాటి సత్యనారాయణ గుండా రమేష్ మండల నాయకులు సిద్ధంశెట్టి కనకరావు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 16:** స్థానిక కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఏటూర్ నాగారం ఆధ్వర్యంలో తహసిల్దార్ జగదీశ్వర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా మందుల విక్రయాలను నిషేధించాలని, తదితర డిమాండ్లతో ఏ ఐ ఓ సి డి నిర్ణయం మేరకు మే 20 బుధవారం రోజున మెడికల్ షాపుల దేశవ్యాప్త బందులో భాగంగా మందుల దుకాణాలు బంద్ చేస్తున్నట్లు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు తాసిల్దార్ జగదీశ్వర్ కు వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి అజ్మత్ ఖాన్, బోరగా ని బాబురావు ,పళ్ళ కిరణ్ కుమార్, నాగేశ్వరరావు తదితర మెడికల్ షాప్ ల యజమానులు పాల్గొన్నారు.

# కత్తి గూడెం శివగంగా ఎత్తిపోతల పథకాన్ని మరమ్మత్తులు చేసి రైతులకు సాగునీరు అందించాలి

### ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

### కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**మంగపేట మే16, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని కత్తి గూడెం శివగంగా ఎత్తిపోతల పథకాన్ని మరమ్మత్తులు చేసి రైతులకు సాగునీరు అందించాలి. శివగంగ ఎత్తిపోతల పథకాన్ని నిరుపయోగంగా ఉన్న సబ్ స్టేషన్ ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేసిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు మంగపేట మండలం కత్తి గూడెం గ్రామ శివారులోని గోదావరి ఒడ్డున నిర్మించిన శివగంగ ఎత్తిపోతల పథకం కింద నిర్మించబడిన ఇంటెక్ వెల్ ను ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు రైతులతో పాటు సందర్శించి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కోట్ల రూపా యలు ఖర్చుపెట్టి ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగినది కానీ ఇప్పుడు నిరుపయోగంగా ఉన్న శివగంగ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే మరమ్మత్తులు చేసి గోదావరిలో ఉన్న ఇసుకమేటలను తొలగించి నీళ్లు వచ్చే విధంగా చేసి ఇక్కడ ఉన్న 15వందల ఎకరాల రైతులకు నీరు అందించాలని మంత్రి సీతక్కకి తెలియజేస్తున్నాను. వెంటనే శివగంగ ఎత్తిపోతల పథకాన్ని రిపేరు చేసి ఇక్కడ సాగు చేస్తున్న 15వందల ఎకరాలకు రైతులకు సాగునీరు అందించాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఇలాంటి చిన్న ప్రాజెక్టులను పట్టించు కోకపోవడం చాలా బాధాకరమని 15వందల ఎకరాల సాగు విస్తీర్ణం ఉన్న ఈ ప్రాజెక్టుపై ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం శ్రద్ధ పెట్టి రైతులకు మీరు అందించాలని కాకులమర్రి లక్ష్మణ్



బాబు ఆవేదన వ్యక్తం చేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రైతుల అభ్యర్థన మేరకు కేసిఆర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎన్నికలు వచ్చినా సందర్భంగా ఆ పని జరగకుండా ఆగిపోయిందని లక్ష్మణ్ బాబు తెలియ జేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం శివగంగా ఎత్తిపోతల ఇంటెక్ వెల్ నిరుపయోగంగా పడి ఉన్న కారణంగా వెంటనే మరమ్మత్తులు చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. శివగంగ ఎత్తిపోతల పథకం కోసం సబ్ స్టేషన్ నిర్మాణాన్ని కూడా పునరుద్ధించాలని కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక రైతులతో పాటుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణయ్య తుమ్మ మల్లారెడ్డి ఎడ్లపల్లి నరసింహారావు ఎండి వలీ బాబా కూనూరి అశోక్ కాకులమర్రి ప్రదీప్ రావు బాడిషా నాగ రమేష్ చిట్టి మల్ల సమ్మయ్య కొమరం రామ్మూర్తి సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు తుక్కాని శ్రీనివాస్ యలవర్తి శ్రీనివాసరావు కర్రి శ్రీను సుదర్శన్ సంతోష్ హుస్సేన్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఆరోగ్య కేంద్రమే అనారోగ్యం

### పసర పి హెచ్ సిలో మూతపడ్డ మూత్రశాలలు

### తాగునీటికి కటకట నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

### నానా అవస్థలు పడుతున్న రోగులు.





**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఆరోగ్య కేంద్రమే అనారోగ్య కేంద్రంగా పసరప్రభుత్వ ఆసుపత్రి తయారైంది. గత సుమారుగా 8 నెలల నుంచి ఆసుపత్రికి నీటి సమస్య ఉండడంతో, మూత్రశాలలు మూతపడ్డాయి. అలాగే తాగునీటి కి నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా పసర ప్రభుత్వ ఆసుపత్రి వింత పరిస్థితి నెలకొంది. మెడికల్ ఆఫీసర్ గది ఎదురుగా ఉన్న మూత్రశాలలు నీటి సౌకర్యం లేక ఆ గదికి డోర్లు లేక రోగులు మెడికల్ ఆఫీసర్ గదికి వెళ్లాలంటే వాంతులు చేసుకునే విధంగా ఉందని రోగులు ఆరోపిస్తున్నారు. రోగులకు చికిత్స అందించే వార్డులోనే "మూత్రశాల" తలుపు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. శనివారం ఉదయం 10:32 గంటలకు తీసిన చిత్రంలో ఆసుపత్రి వార్డు దుస్థితి బయటపడింది. వార్డు మధ్యలో సెలైన్ స్టాండ్, పిల్లలను సుచే యంత్రం, మందుల ట్రాలీలు ఉండగా, సరిగ్గా వాటి వెనుకే మూత్రశాల తలుపు కనిపిస్తోంది. వార్డులోనే మరుగుదొడ్డి ఉండటంతో దుర్వాసన, అపరిశుభ్రతతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, ఈ ఆసుపత్రి విబీ







163 పక్కనే, పసరనగరం గ్రామంలో ఉంది. పరిశుభ్రత పాటించాల్సిన వైద్యశాలలో ఇలాంటి ఏర్పాట్లు ఉండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, గర్భిణులు, వృద్ధులు ఇక్కడికి వైద్యం కోసం వస్తే ఇన్ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఉందని వాపోతున్నారు.

**వెళ్లలేక... ఉండలేక....** ఓపి కోసం వచ్చే మహిళలు వృద్ధులు, కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయటకు వెళ్లాల్సిన దుస్థితి... టాయిలెట్లు కు తాళాలు వేసి ఉండడంతో దుర్వాసనతో ఆ ప్రాంతమంతా కంపు కొడుతుంది పైగా తాగేందుకు చుక్క నీరు కూడా లేకపోవడంతో దాహంతో రోగులు అల్లాడిపోతున్నారు. "108 సిబ్బంది ఆస్పత్రిలో ఉంటే వారు ఆసుపత్రి సిబ్బందికి అలాగే వృద్ధులకు, వికలాంగులకు, వచ్చే రోగుల పరిస్థితిని బట్టి వారు వాడుకునే వాటర్ క్యాన్ నుంచి రోజు రోగులకు త్రాగునీరు ఇస్తున్నారని విశ్వసనీయ సమాచారం..!!! ఆసుపత్రిలో ఇన్ పేషంట్ రూమ్, రోగుల వార్డు, పక్కనే ఉన్న మూత్రశాలలు వాడక, నీటి సౌకర్యం లేక, ఆ మూత్రశాల గదికి వెళ్లాలంటే నానా దుర్గంధం వాసనతో మూత్రశాలలో కంపు కొడుతున్నాయి. రోగుల వార్డులో చికిత్స కోసం వచ్చేవారు, ఆ వాసనతో ఇంకింత పేషెంట్ అయి ఇంటికి పోయే పరిస్థితి నెలకొంది. మూత్రశాలలను వేరువేరుగా ఏర్పాటు చేయాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలా జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి తాగునీటి సమస్య,, వార్డులోని మూత్రశాలను తొలగించి, రోగులకు మెరుగైన వసతులు కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

# పశువుల అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలి

### ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ శనివారం మల్లంపల్లి వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్ట్ లను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ములుగు జిల్లా నుండి ఎట్టి పరిస్థితుల్లో పశువుల అక్రమ రవాణా జరగకూడదని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహించే సిబ్బంది షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహించాలని, ఎవరు కూడా విధులలో అలసత్వం వహించరాదని హెచ్చరించారు. పశువుల రవాణా చేసే వ్యక్తుల వద్ద సరైన పత్రాలు ఉన్నాయా లేదా నిశితంగా తనిఖీ చేయాలని సూచించారు. తనిఖీ చేసిన వాహనాలు వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. చెక్పోస్ట్ విధుల్లో ఉన్న సిబ్బందికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయా పోలీస్ స్టేషన్ అధికారుల ను ఆదేశించారు. ఈ తనిఖీలలో ములుగు డిఎస్పి రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్, ములుగు సీఐ సురేష్ మరియు ములుగు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఉపేందర్ పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

# ప్రతి రైతుకు ఎల్లవేళలా అండగా ఉంటాం

### వాహనాల కొరతపై తక్షణ స్పందన..

### ధాన్యం రవాణా అయ్యే వరకు అండగా ఉంటాం. .

### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలపై సమీ క్ష. .

### జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నథ్ కేకాన్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** రైతుల సమస్యల పరిష్కారానికి ములుగు జిల్లా పోలీస్ శాఖ అండగా నిలుస్తోంది. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ అన్నారు. గోవిందరావుపేట మండల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే పస్రాలోని ధాన్యం కొనుగోలు వరి కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తమకు వాహనాల కొరత ఉందని, ధాన్యం తరలింపునకు ఇబ్బందిగా ఉందని విన్నవించారు. రైతుల వినతిపై వెంటనే స్పందించిన ఎస్పీ లారీ అసోసియేషన్ వారితో మాట్లాడి తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల ధాన్యం గింజలు, అన్నీ రవాణా అయ్యేంతవరకు ములుగు పోలీస్ శాఖ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. "ప్రతి రైతుకు ఎల్లవేళలా అండగా ఉంటాం" అని ఎస్పీ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్శనలో ములుగు డిఎస్పీ రవీందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శంకర్ పాల్గొన్నారు. పస్రా సీఐ దయాకర్, పస్రా ఎస్సై తాజుద్దీన్ హాజరయ్యారు.

# పశువుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### సోమల గడ్డ చెక్ పోస్టు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్

### ఆకస్మిక తనిఖీలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ములుగు జిల్లా వ్యాప్తంగా పశువుల అక్రమ రవాణాపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతోంది. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ పశువుల రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ స్పష్టం చేశారు. శనివారం చల్వాయి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 163 జాతీయ రహదారి సోమల గడ్డ క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్పోస్టు ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. చెక్పోస్టుల వద్ద వాహనాల తనిఖీ విధానం, రికార్డుల నిర్వహణ, పశువుల రవాణాకు సంబంధించిన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పశువుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెక్పోస్టుల్లో విధులు నిర్వహించే సిబ్బంది షిఫ్ట్ల వారీగా అప్రమత్తంగా పనిచేయాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువులను తరలించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సంబంధిత అనుమతి పత్రాలు, రవాణా ధృవపత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అదేవిధంగా తనిఖీ చేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. చెక్పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగిన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించిన ఎస్పీ, ప్రజల సహకారంతో జిల్లాలో అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శంకర్, పస్ర సీఐ దయాకర్, పస్ర పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ తాజుద్దీన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం

**వర్షాభావ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు వర్షాకాలానికి ముందే నాలా పూడికతీత పనులు పూర్తివరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**

**మే 16, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్:**

నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ ఈ సి ప్రధాన రహదారి వెంట నిర్మించనున్న కల్వర్ట్, సైడ్ డ్రైనేజీ పనులు, రాజాజీనగర్ నాలా బ్రిడ్జి పూడికతీత పనులను ఎమ్మెల్యే, కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా అశోక్ జంక్షన్ నుంచి బుద్ధభవన్ మీదుగా కాకతీయ యూనివర్సిటీ వరకు రోడ్డు పరిస్థితులను క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా నాలాల పూడికతీత పనులను వచ్చే పది రోజుల్లో పూర్తి చేసి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. అశోక్ జంక్షన్ నుంచి కె యు రోడ్డు వరకు ప్రజా రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరచాలని, ఆర్టీసీ బస్సులు సులభంగా రాకపోకలు సాగించేలా బస్ స్టాండ్ నుంచి కాంగ్రెస్ భవన్ రోడ్డు మీదుగా కె యు రోడ్డుకు అనుసంధానం



చేసే ప్రతిపాదనలను పరిశీలించినట్లు తెలిపారు. ఇప్పటికే అంబేద్కర్ జంక్షన్ నుంచి వడ్డేపల్లి చర్చి వరకు రోడ్డు విస్తరణ, సైడ్ డ్రైనేజీ నిర్మాణం, జంక్షన్ల సుందరీకరణ పనుల కోసం సుమారు రూ.24 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. అతి త్వరలో శంకుస్థాపన చేసి పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జీడబ్ల్యూఎంసీ ఈఈ రవికుమార్, డీఈ సారంగపాణి, డిఈ గోపి, సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఎమ్ హెచ్ ఓ రాజేష్, సంబంధిత శాఖల అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## అత్యాధునిక విద్యను అందిస్తున్న పింగిళి డిగ్రీ కళాశాల

ప్రభాతవార్త సుబేదారి:



పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ విద్యార్థులకు అత్యాధునిక విద్యను అందిస్తున్నదని హనుమకొండ ఎం ఎల్ ఏ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, విద్యా వారోత్సవాలలో భాగంగా పింగిళి కళాశాల 2026 27 అడ్మిషన్ పోస్టర్ ను ఎం ఎల్ ఏ నాయిని రాజేందర్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. పింగిళి కళాశాలలోని సైన్సు,ఆర్ట్సు,కామర్స్ మొదలైన అన్ని విభాగాలలో అత్యుత్తమమైన , నాణ్యమైన, అత్యాధునిక బోధన అందిస్తున్న పింగిళి కళాశాలలో విద్యార్థినిలు చేరి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎం ఎల్ ఏ సూచించారు.కళాశాలలో బి.ఏ,బి.కాం.కాంప్యూటర్స్ ,బీకాం బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్,ఇన్స్యూరెన్స్ ,బి.బి.ఎ, బీఎస్సీ లైఫ్ సైన్స్, బి.ఎస్సీ ఫిజికల్ సైన్స్, బీఎస్సీ డైరీ,పౌల్ట్రీ మేనేజ్మెంట్ కోర్సులు ఉన్నాయని, కళాశాలకు జాతీయ స్థాయి న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు,అటానమస్ హోదా ఉన్నదనీ ,సుశిక్షితులైన అధ్యాపకులు ఉన్నారని, సువిశాలమైన కళాశాల భవనం, అధునాతన సైన్స్ ల్యాబ్ లు,కంప్యూటర్ లాబ్ లు, డిజిటల్ తరగతి గదులలో ఆధునిక బోధన జరుగుతుందనీ, సివిల్స్, గ్రూప్స్ ఇంకా అనేక రకాల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ నిరంతరం జాబ్ మేళాల ద్వారా విద్యార్థులకు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ కు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఆరవ రోజు విద్యా వారోత్సవాల వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని,విద్యా వారోత్సవాల సమన్వయ కర్త డా.డి. రామకృష్ణా రెడ్డి , డా. లకన్ సింగ్,డా. రాజిరెడ్డి, డా. రేణుక,డా.మాధవి ,కళాశాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు వంగపల్లి రైతువేదికలో అవగాహన సదస్సు

కమలాపూర్: ప్రభాత వార్త.

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల వరంగల్ వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని శనివారం కమలాపూర్ మండలం వంగపల్లి రైతువేదికలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ కళాశాల ఉద్యానవన విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇ.రాంబాబు రైతులకు సాగులో మెళకువలు వివరించారు. తక్కువ యూరియా వాడకంతో ఖర్చు తగ్గడంతో పాటు భూసారం కాపాడుకోవచ్చని సూచించారు. పంట మార్పిడి ద్వారా చీడపీడల ఉధృతి తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. నీటిని పొదుపుగా వాడుకునే బిందు, తుంపర సేద్యం వంటి సమర్థవంతమైన నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువుల వాడకంతో భూసారాన్ని పెంచుకోవాలని, సేంద్రియ వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడులతో పాటు మంచి ధర పొందవచ్చని వివరించారు. రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చౌడు భూముల పునరుద్ధరణకు జిప్సం వాడకం, సేంద్రియ ఎరువుల వినియోగం వంటి యాజమాన్య పద్ధతులను సూచించారు.వెటర్నరీ విభాగం టీచింగ్ అసోసియేట్ డాక్టర్



వి.పావని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పశువుల పాకల నిర్మాణానికి అందిస్తున్న సబ్సిడీ పథకాల వివరాలు తెలిపారు. వర్షాకాలంలో పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు ముందస్తు టీకాలు వేయించడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం వంటి జాగ్రత్తలు వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి జయప్రకాష్ రెడ్డి రైతులకు క్రాప్ బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలంటే ప్రతి సీజన్‌లో పంట వివరాలు నమోదు తప్పనిసరి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థినులు జై.సంధ్య, టి.వైష్ణవిలు, గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు నేరుగా రైతుల క్షేత్రాల వద్దకు వచ్చి సందేహాలు నివృత్తి చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు

## తల్లిదండ్రులు భగవత్ స్వరూపులు

**ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్.**

**మే 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల సంస్కార్ కార్యక్రమంలో శనివారం సాయిబాబా మందిర ధర్మకర్త, ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. చిన్నారుల్లో సంస్కారం, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవించడం భారతీయ సంస్కృతికి మూలస్థంభమని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే మంచి అలవాట్లు అలవరచుకుంటే భవిష్యత్తులో ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు వినయం, బాధ్యత, మానవత్వం కూడా సమానంగా అవసరమని వివరించారు. అలాగే హిందూ ధర్మ ప్రచార పరిషత్, తిరుమల తిరుపతి దేవస్థానం వారు ముద్రించిన"మానవులందరికీ



భగవద్గీత" పుస్తకాలను విద్యార్థులకు అందజేసి, ప్రతిరోజూ కొంతసేపైనా పుస్తక పఠనం చేయాలని ప్రోత్సహించారు. భగవద్గీత బోధనలు జీవితానికి దారిదీపంలా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి, ప్రభు చైతన్య, లక్ష్మీ రావు, అనిత, అనిరిత, కె.వి రావు, నరేష్, శ్రీకాంత్, సరోజన, రఘు తదితరులు పాల్గొన్నారు. బాల సంస్కార్ కార్యక్రమం విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడంలో విశేష పాత్ర పోషిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు

## సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎం.ఎస్.ఎం.ఈ రుణ వితరణ కార్యక్రమం

**కాజిపేట్ మండల్ మే16(ప్రభాతవార్త)**



సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల ఎంఎస్ఎంఈ అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం, బ్యాంకులు అనేక రుణ వితరణ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. వ్యాపార విస్తరణకు, వర్కింగ్ క్యాపిటల్ (నిర్వహణ మూలధనం) కోసం వివిధ ప్రభుత్వ పూచీకత్తు, రాయితీ పథకాల ద్వారా సులభంగా రుణాలు అందుబాటులో ఉన్నాయి.ప్రజల అవసరాలకు ఆలోచనలకు అనుగుణంగా ఎంఎస్ఎంఈ పథకాలను రూపొందించటంలో సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎప్పుడు ముందుంటుందని రాజా కుమార్ రీజినల్ హెడ్ వరంగల్ రీజియన్ అన్నారు, వరంగల్ శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన దేశ వ్యాప్త ఎంఎస్ఎంఈ రుణ వితరణ కార్యక్రమం పాల్గొని సెంట్ హోటల్,సెంట్ జీఎస్టీ సెంట్ సంజీవని,సెంట్ షాప్,సెంట్ బిజినెస్, సెంట్ మోర్టగే తదితర ఎంఎస్ఎంఈ పతకాల గురించి అవగాహన కలిగించారు. తరువాత,ఎంఎస్ఎంఈ మంజూరు పత్రాలు వినియోగదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో టీ.సాయి కుమార్,చీఫ్ మేనేజర్, శివశంకర్ బ్రాంచ్,హెడ్,వరంగల్,సచ్చిదానంద,ప్రశాంత్, హన్మకొండ బ్రాంచ్ హెడ్, రమేష్ నక్కల గుట్ట బ్రాంచ్ హెడ్,బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

## హన్మకొండ ప్రెస్ క్లబ్ లో ఘనంగా టియుడబ్ల్యూజే జిల్లా మహాసభ

**మే 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

హనుమకొండ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టియుడబ్ల్యుజే )జిల్లా మహాసభకు ఘనంగా జరిగింది. ఈ మహాసభకు కుడా చైర్మన్, హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు మరియు జర్నలిస్ట్ అక్రిడిటేషన్ల సరళీకరణ కోసం ప్రభుత్వం ఒక సమగ్రమైన విధివిధానాన్ని ( ఇంటిగ్రేటెడ్ పాలసీ ) రూపొందిస్తోందని ఆయన పేర్కొన్నారు. మీడియా అకాడమీ ద్వారా జర్నలిస్టుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు తన వంతుగా పూర్తి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ మహాసభల్లో జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు, యూనియన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ సిటి మే16 ప్రభాతవార్త**



వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శంభునిపేటలో శనివారం సమగ్ర శిక్ష తెలంగాణ దివ్యాంగుల ఉపకరణాల సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు సహాయక ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని దివ్యాంగులకు 115 సహాయక ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎప్పుడూ ఆత్మస్థైర్యం కోల్పోకూడదని, జీవితంలో ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. దివ్యాంగులకు దేవుడు అసాధారణ ప్రతిభను ప్రసాదించాడని, ఆ ప్రతిభను వెలికితీయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మనోవికాస కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత విద్యా సంవత్సరంలో ఆగస్టు నెలలో నిర్వహించిన అసెస్‌మెంట్ క్యాంపులో అర్హులుగా గుర్తించిన 99 మంది దివ్యాంగ విద్యార్థులకు గాను మొత్తం 115 సహాయక ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ ఉపకరణాలలో బ్రెయిలీ కిట్లు, మొబైల్ ఫోన్లు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు ఇతర అవసరమైన ఉపకరణాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, సిఎమ్ఓ !!ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ డా. కె. శ్రీనివాస్, డిఎమ్ హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫీక్, సిఆర్పి లు, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## కుమ్మరి సంఘం సభను విజయవంతం చేయండి

### కుమ్మరి సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు పోతుగంటి రాజశేఖర్

**వరంగల్ సిటి మే16 ప్రభాతవార్త**



చలో హైదరాబాద్ రాష్ట్ర కుమ్మరి సంఘం కార్యవర్గ సమావేశం విజయవంతం చేయాలని కుమ్మరి సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు పోతుగంటి రాజశేఖర్ పిలుపునిచ్చారు. రేపు హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంతి రావు ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి జిల్లా నుండి కుమ్మరి కులస్థులు అధిక సంఖ్యలో తరలి రావాలని అన్నారు. కుమ్మర్ల ఆత్మగౌరవ పోరాటం, వృత్తిదారుల సమస్యలు, చట్టసభలలో సమాన హక్కులు ఇతర అంశాలపై సమావేశం లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కుమ్మరి కులస్తులు రాజకీయ నాయకులు సర్పంచులు జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై కుమ్మర్ల హక్కులను సాధించటంలో తమ వంతు కృషి చేయగలరని పోతుగంటి రాజశేఖర్ కోరారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై సిపిఐ ఆగ్రహం

### వర్ధన్నపేటలో రాస్తారోకో

**వర్ధన్నపేట/మే 16 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సిపిఐ (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి బొడ్డుపల్లి సాయిలు నేతృత్వంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఖమ్మంవరంగల్ ప్రధాన రహదారిపై కార్యకర్తలు బైఠాయించి నిరసన తెలపడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తోంది బొడ్డుపల్లి సాయిలు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బొడ్డుపల్లి సాయిలు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య, పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపుతోందని మండిపడ్డారు. నిత్యావసర వస్తువుల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలను విచ్చలవిడిగా పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధరల పెరుగుదల వల్ల పేదలు మరింత అప్పుల పాలయ్యే ప్రమాదం ఉందన్న ఆయన, పెంచిన ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఆరెల్లి రవి, వర్ధన్నపేట పట్టణ కార్యదర్శి కొండేటి, హమాలీ కార్మికులు చిలుముల్ల మల్లేశం, స్థానిక పట్టణ నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## విబిజీ రామ్ జీ పనులను పరిశీలించిన ఎంపీడీవో దీపిక

**బయ్యారం, ప్రభాతవార్త, మే 16.**



బయ్యారం మండలంలోని సింగారం గ్రామపంచాయతీలో విబిజీ రామ్ జీ పనులను ఎంపీడీవో దీపిక శనివారం పరిశీలించారు. పనుల నిర్వహణ, కూలీల హాజరు, సౌకర్యాలపై ఆరా తీశారు. జాబ్ కార్డులు కలిగిన ప్రతి కూలీ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ లకు సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలకు తాగునీరు, విశ్రాంతి వంటి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ పరిశీలనలో సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్, ఏపిఓ సజన్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్‌అసిస్టెంట్, సిబ్బంది, గ్రామ కూలీలు పాల్గొన్నారు.

## కోర్టు వారెంట్‌ను ఉల్లంఘించిన నిందితుల అరెస్ట్

### రిమాండ్‌కు తరలింపు

**గీసుగొండ మే 16 ప్రభాతవార్త.**

గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సుదీర్ఘకాలంగా కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా పరారీలో ఉన్న నిందితులను గీసుగొండ పోలీసులు చాకచక్యంగా పట్టుకుని, నాన్ బెయిలబుల్ వారెంట్ అమలు చేసి ఈరోజు రిమాండ్‌కు పంపారు. గీసుగొండ పోలీసుల కథనం ప్రకారం 01. నందనాయక్ తండా నివాసి అయిన బాదావత్ రవి, తండ్రి: పంతులు, వయస్సు: 35 సం: వ్యవసాయం పై 2019 లో కేసు నమోదైంది. 2. అగ్రహంపహాడ్ గ్రామ నివాసి మాదాసి కుమారస్వామి, తండ్రి: గట్టయ్య, వయస్సు: 39సంః మాదిగ, వృత్తి: పెయింటింగ్, 2023 సంవత్సరం లో కేసు నమోదైంది. 3. ఈస్ట్ ఫోర్ట్, వరంగల్ నివాసి సిరబోయిన రాజు, తండ్రి: యెల్లయ్య, వయస్సు: 25 సం:, ముదిరాజ్, వృత్తి: కూలీ, 2016 సం:లో కేసు నమోదైంది, 4. తిమ్మంపేట గ్రామ నివాసి ఆల్డొండ కరుణాకర్, తండ్రి: బిక్షపతి, 24 సం:మాదిగ, హమాలి, 2023 సం: కేసు నమోదైంది. ఈ కేసులకు సంబంధించిన " జె ఎఫ్ సి ఎం " వరంగల్ కోర్టులో విచారణ జరుగుతోంది. నిందితులు గత కొంతకాలంగా కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా, పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నారు. అందువల్ల నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. ఈ సందర్భంగా గీసుగొండ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. విశ్వేశ్వర్ మాట్లాడుతూ చట్టాన్ని, కోర్టు ఆదేశాలను పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయని, కోర్టు వారంటూ ఉన్న ప్రతి ఒక్కరిని చట్టంముందునిలబెడతామని స్పష్టం చేశారు.

## ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటుపై వర్ధన్నపేట కాంగ్రెస్ నేతల హర్షం

**వర్ధన్నపేట/మే 16 ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేయడంపై వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం హర్షం వ్యక్తం చేశారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారుల ఆకాంక్షలను గౌరవిస్తోందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమ క్రెడిట్ అంతా తమ కుటుంబానికే దక్కాలనే కుట్రతో ఉద్యమకారులను విస్మరించి, నమ్మకద్రోహం చేసిందని మండిపడ్డారు. అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను గత ప్రభుత్వం అవమానిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆమెను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించి గౌరవించిందని గుర్తు చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా.. కే. కేశవరావు చైర్మన్‌గా, పొన్నం ప్రభాకర్, కోదండరాం, అద్దంకి దయాకర్, శోభన్ రెడ్డిలతో కమిటీ వేసి ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందన్నారు. ఈ కమిటీ ద్వారా ఉద్యమకారులకు పెన్షన్లు, ఇళ్ల స్థలాలు దక్కనున్నాయని, ఇందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్, భీమా నాయక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందలో 2027 జనాభా గణన సన్నాహక సమీక్షా

### సమన్వయంతో పనిచేసి గణనను విజయవంతం చేయాలి

### తహసీల్దార్ విజయసాగర్

**వర్ధన్నపేట/మే 16 ప్రభాతవార్త**

భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న 2027 భారత జనాభా గణన సన్నాహకాల్లో భాగంగా ఇల్లంద గ్రామంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇల్లంద గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో తహసీల్దార్ విజయసాగర్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే జనాభా గణనలో గ్రామంలోని ప్రతి ఇంటిని, ప్రతి వ్యక్తిని ఖచ్చితంగా నమోదు చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ, గ్రామ పంచాయతీ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య మాట్లాడుతూ.. జనాభా గణన ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృతంగా చైతన్యం తీసుకురావాలన్నారు. గణన సమయంలో ప్రజలు అందించే వ్యక్తిగత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంటాయని, కాబట్టి ఎలాంటి అపోహలు లేకుండా ఖచ్చితమైన సమాచారాన్ని అందించేలా గ్రామస్తులకు భరోసా కల్పించాలని ఆయన తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో కార్యదర్శి శంకర్ రావు, స్థానిక రెవెన్యూ సిబ్బంది, వార్డు సభ్యులు , గ్రామ పంచాయతీ సిబ్బంది రాజు, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



# మక్కలు - ధాన్యం కొనగోళ్లు సజావుగా నిర్వహించాలి

**- కాంటా అయిన వెంటనే మిల్లులకు తరలించాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లాలో కొనసాగుతున్న మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. శనివారం జిల్లాసమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీకాన్ఫరెన్స్ హాల్లో మొక్కజొన్న, ధాన్యంకొనుగోళ్ల ప్రక్రియపై అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి జిల్లాకలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గన్నిబ్యాగుల నిల్వాలు, హమాలీల అందుబాటు, గోదాముల సామర్థ్యం, రవాణ తదితర వివరాల గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న మొక్కజొన్న, ధాన్యంకొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువస్తున్న మొక్కజొన్న, వరిధాన్యాన్ని ఆలస్యం లేకుండా తూకంవేసి వెంటనే కొనుగోలు ప్రక్రియ పూర్తిచేయాలని తెలిపారు. మిల్లులకు ధాన్యం రవాణాకోసం అవసరమైన లారీలను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నిబ్యాగుల కొరత తలెత్తకుండా తగిన నిల్వాలు ఉంచాలని, అవసరమైతే అదనపు గన్నిబ్యాగులను వెంటనే సరఫరా చేసేలాచర్యలు తీసుకోవాలని, రైతులు ధాన్యంతీసు కువచ్చిన తర్వాత గన్నిబ్యాగుల కొరత కారణంగా వేచిఉండాల్సిన పరిస్థితి రాకూడదని స్పష్టంచేశారు. కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన ఓపీఎంఎస్ నమోదును ఎప్పటికప్పుడు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరుపట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో భాస్కర్, మార్క్‌ఫెడ్ డీఎం చంద్రశేఖర్, డీసీఓ కోదండరాములు, డీఎంఓ రామకృష్ణ, అదనపు డీఆర్‌డీవో నూరుద్దీన్, పౌరసరఫరాల సంస్థ డీఎం హతిరామ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామకృష్ణ, డీసీఎస్ఓ సురేష్‌రెడ్డి, రవాణశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయశాఖ అధికారి అంబికాసోనీ ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కే " మస్కా"..! వైద్యాధికారుల "వింత" వివరణ..!!

**- 3:42కే పీహెచ్‌సీకి తాళం..!!**

**- 4గంటల వరకు పనిచేశామంటూ అబద్ధాలు..!**

**- మల్కాపూర్ పీహెచ్‌సీ నిర్లక్ష్యం.. వంతపాడిన డీఎంహెచ్ఓ..!**

చిల్పూర్, మే 16 ప్రభాతవార్త :

ప్రజలకు అత్యవసర సమయాల్లో వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆస్పత్రులు బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నాయి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా, తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఏకంగా జిల్లా కలెక్టర్‌కే తప్పుడు నివేదికలు సమర్పిస్తూ వైద్యాధికారులు బరితెగిస్తున్నారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం (పీహెచ్‌సీ)లో తాజాగా చోటుచేసుకున్న ఘటనే దీనికి నిదర్శనం. 3:42గంటలకే ఆస్పత్రికి తాళాలువేసి, సాయంత్రం 4గంటల వరకు సేవలందించామంటూ అధికారులు ఇచ్చిన వింతవివరణ ఇప్పుడు జిల్లావ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

-

**కోతికాటు బాధితుడికి తప్పని తిప్పలు..:**

శుక్రవారం ఒకవ్యక్తిపై కోతిదాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. అత్యవసరంగా చికిత్స చేయించడంకోసం బాధితుడిని కుటుంబసభ్యులు వెంటనే మల్కాపూర్ పీహెచ్‌సీకి తరలించారు. అయితే అక్కడికి





చేరుకున్న బాధితులకు తీవ్రనిరాశేఎదురైంది. అప్పటికే ఆస్పత్రి ప్రధాన తలుపులకు తాళాలు వేసిఉన్నాయి. సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడంతో, కోతికాటు నొప్పితో బాధపడుతున్న వ్యక్తిని వైద్యంకోసం ఇతర ప్రాంతానికి తరలించాల్సివచ్చింది. ప్రభుత్వ ఆస్పత్రి నమ్ముకుంటే ప్రాణాలకే ముప్పు వచ్చేలా ఉందని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు.

-

**గూగుల్ లెన్స్ ఫొటోలతో గుట్టురట్టు..!**

ఆస్పత్రి మూసివేసి ఉన్న సమయంలో అక్కడ ఉన్న వార్త ప్రతినిధి తాళంవేసి ఉన్న పీహెచ్‌సీ దృశ్యాలను తన మొబైల్‌లో ఆధునిక సాంకేతికత (గూగుల్ లెన్స్) ఆధారంగా సేకరించిన ఆఫొటోల సమయాన్ని పరిశీలిస్తే.. అప్పటికి సమయం మధ్యాహ్నం 3:42గంటలు మాత్రమే అని స్పష్టంగాతేలింది. అంటే, అధికారికంగా విధులు ముగిసే సమయానికి ముందే సిబ్బంది ఆస్పత్రికి తాళాలువేసి చెక్కేసినట్లు తిరుగులేని ఆధారాలు లభ్యమయ్యాయి.

-

**తప్పు కప్పిపుచ్చుకునేందుకు "వింత వివరణ"..!**

ఈ నిర్లక్ష్యంపై "వార్త" కథనాలు రావడంతో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వెంటనే స్పందించారు. అయితే తనతప్పును ఒప్పుకోవాల్సింది పోయి.. జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి (డీఎం అండ్ హెచ్ఓ)కి ఒక వింతవివరణ పంపించారు.

"మా పీహెచ్‌సీ ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 4గంటల వరకు నిరంతరాయంగా పనిచేస్తుంది. బాధితుడు సాయంత్రం 4గంటల తర్వాత వచ్చాడు. అంతేకాకుండా 108అంబులెన్స్ సిబ్బందికోసం ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంచుతాము అని.

**- మల్కాపూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నివేదిక..**

కలెక్టర్‌ను పక్కదోవ పట్టించిన డీఎంహెచ్ఓ..:

ఇక్కడే అసలు కొసమెరుపు దాగి ఉంది. పీహెచ్‌సీ మెడికల్‌ఆఫీసర్ ఇచ్చిన అబద్ధాల నివేదికను కనీసం క్రాస్‌చెక్ చేసుకోకుండా.. జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి (డీఎం అండ్ హెచ్ఓ) కూడా అదే నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించి వంతపాడారు. కాగా, 3:42గంటలకే ఆస్పత్రికి తాళాలు పడినట్లు డిజిటల్ ఆధారాలు స్పష్టంగా కనిపిస్తుంటే.. "4గంటల వరకు సేవలు కొనసాగాయి" అని కలెక్టర్‌కు నివేదిక ఇవ్వడంపై ప్రజలు, ప్రజాసంఘాలు విస్మయం వ్యక్తంచేస్తున్నాయి. ఉన్నతాధికారుల కళ్లుగప్పి కలెక్టర్‌కే మస్కా కొట్టాలని చూసిన సదరు అధికారులపై జిల్లా కలెక్టర్ ఎలాంటిచర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# ధాన్యం రవాణాకు అధికారుల కృషి

బచ్చన్నపేట, మే 16 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్న ధాన్యం రవాణాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ధాన్యం తరలింపుకు లారీలు రాకపోవడంతో అధికారులు లారీలను ఆపి కొనుగోలు కేంద్రాలకు ధాన్యంలోడు కోసం లారీలను తరలిస్తున్నారు. సరైనపత్రాలు లేని వాహనాలపై చర్యలు తీసుకుంటూ, ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. రైతులకు ఇబ్బందులు



కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా తనిఖీలు కొనసాగిస్తున్నామని, త ద్వారా కొనుగోలు పక్రియ వేదమంతమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఐకేపీ నిర్వాహకులు పలువురు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ప్రశాంతంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

జనగామ టౌన్, మే 16 ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నాల్గవ రోజైన శనివారం ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 1154మంది విద్యార్థులకు గాను 20మంది పరీక్షకు గైర్హాజరు కాగా 1134మంది విద్యార్థులు (96.26శాతం) హాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ 183మందికి గాను 21మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 162మంది విద్యార్థులు (88.52శాతం) హాజరయ్యారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం నిర్వహించిన ద్వితీయ సంవత్సరానికి జరిగిన పరీక్షలకు గాను జనరల్ పరీక్షలకు 330మంది విద్యార్థులకు నలుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 326మంది విద్యార్థులు పరీక్షలకు(98.78శాతం) హాజరయ్యారని, అలాగే ఒకేషనల్ పరీక్షలకు 132మంది విద్యార్థులకు గాను 9మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 123మంది విద్యార్థులు (93.18శాతం) హాజరయ్యారని తెలిపారు. జిల్లాలోని పలుపరీక్షా కేంద్రాలను డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి, డెక్ సభ్యులు సునంద, కృష్ణయ్య, ఫ్లయింగ్‌స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. శనివారం జరిగిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డీఐఈవో తెలియచేశారు.

## ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీ.. యువకుడి మృతి

**- ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న మరో ఇద్దరు**

**- స్వల్పగాయాలతో బయటపడిన ముగ్గురు**

తరిగొప్పుల, మే 16 ప్రభాతవార్త :



ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా గాయపడిన మరో ఇద్దరు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న ఘటన తరిగొప్పుల మండలం సోలిపురం గ్రామ శివారులో శనివారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... తరిగొప్పుల మండలపరిధిలోని సోలిపురం గ్రామానికి చెందిన అల్ల రాంచరణ్ (16) తన తల్లి తారమ్మ, అక్క సాత్విక, మేనల్లుడు రిషి, మేకోడలు ప్రియాన్షి(2)లను తీసుకుని ద్విచక్ర వాహనంపై నర్సాయపల్లికి వెళ్లుతున్నాడు. ఇదే క్రమంలో సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం కూటిగల్ గ్రామానికి చెందిన సిరిగిరి రాహుల్ (16) అనే యువకుడు మరో యువకుడితో కలిసి అతివేగంగా అజాగ్రత్తగా బైక్‌పై తరిగొప్పులకు వస్తూ సోలిపురం రోడ్డు మూలమలుపువద్ద రాంగ్‌రూట్‌లో రాంచరణ్ బైక్‌ను ఢీకొట్టడంతో ఘటనలో రాంచరణ్ అక్కడికక్కడే దుర్మరణం చెందగా, సిరిగిరి రాహుల్, రెండుసంవత్సరాల పాప ప్రియాన్షి తీవ్రంగా గాయపడగా మిగతా ముగ్గురు స్వల్పగాయాలతో బయటపడ్డారు. స్థానికులు తీవ్రంగా గాయపడిన రాహుల్, ప్రియాన్షిని చికిత్సనిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీదేవి తెలిపారు.

## బచ్చన్నపేట ఎంపీడీవోగా లావణ్య

బచ్చన్నపేట, మే 16 ప్రభాతవార్త :



మండలఅభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా బోజనపల్లి లావణ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన మమతబాయి హైదరాబాద్ జీహెచ్ఎంసీకి బదిలీఅయ్యారు. కార్యాలయ సిబ్బంది మమతబాయికి వీడ్కోలుపలికి నూతన ఎంపీడీవో లావణ్యకు స్వాగతం తెలిపారు. మండల అభివృద్ధి, గ్రామాల్లో మౌళికవసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సమర్థంగా పనిచేస్తానని బోజనపల్లి లావణ్య పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించేందుకు తమవంతు కృషి చేస్తానన్నారు.

# షీ టీమ్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## -షీ టీమ్స్ ఎస్సై స్వాతి

నర్సంపేట,మే 16,ప్రభాతవార్త

మహిళల,బాలికల సంరక్షణ కొరకు షీ టీమ్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట షీ టీమ్స్ ఎస్సై స్వాతి అన్నారు. శనివారంనర్సంపేట పట్టణంలోని విస్డం పాఠశాల ఆవరణంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్,ప్రతిభా స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా మానవ అక్రమ రవాణా మరియు మహిళలపై హింసకు వ్యతిరేకంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదసునకు హాజరైన సబ్ ఇన్స్పెక్టర్స్ స్వాతి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కుటుంబం నుంచి మొదలుకొని అన్నిచోట్ల మహిళలని,ఆడపిల్లల్ని వేధించే వారి సంఖ్య పెరిగిందని ముఖ్యంగా ఇది భౌతికంగా మరియు ఆన్లైన్, సోషల్ మీడియా వేదికల ద్వారా ఎక్కువ జరుగుతుందని ఎవరైనా తెలిసిన వారు గానీ తెలియని వ్యక్తులు గాని మహిళలని లేదా పిల్లల్ని వేధించినట్టయితే



చట్టరీత్యా వారు పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరు కూడా అటువంటి చర్యలకు పూనుకోవద్దని అలా ప్రవర్తించిన వారు పైన చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎవరైనా బాధిత మహిళలు నేరుగా మీకు జరిగిన ఇబ్బందిని రిపోర్ట్ చేయడానికి షీ టీమ్స్ సంప్రదించవచ్చని మీ వివరాలను గోపన్న పెట్టి దానికి కారణమైన వ్యక్తుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నర్సంపేట పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ మహిళలు ఎక్కువగా పనిచేసే చోట్ల వేధింపులకు గురవుతున్నారని మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని కావున బాధిత మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ జూలూరి రోజా రాణి, శ్రీ రామోజీ రోజా రాణి, వేల్పుల శ్రీలత,ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణా,శ్రీకాంత్,ప్రతిభా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి బి.సుదర్శన్ గౌడ్,స్వయంకృషి సంస్థ కార్యదర్శి బి,ప్రభాకర్,మరిబోయిన వెంకటస్వామి తదితరులతో పాటు సుమారు 70 మంది మహిళలు పాల్గొన్నారు.




## రైతులు దూర ప్రాంతాలకు వెళ్ళి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికం



దుగ్గొండి, మే 16, ప్రభాతవార్త

రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికం అవుతాయని సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రం ఉంది. దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేటు వ్యాపారస్తుల వద్దకు సరుకులను విక్రయిస్తే తూకంలో మోసాలు జరుగుతాయన్నారు. నాణ్యమైన సరుకుకు మద్దతు ధర ఉంటుందన్నారు. రైతుల సరుకులను తూకం అయిన వెంటనే ట్రాన్స్ పోర్టు పంపించాలని రైసు మిల్లర్లు సహకరించి వెంటనే దిగుమతి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోడెం శ్రీలత మల్లేష్, డైరెక్టర్ కోమాండ్ల సూరారెడ్డి, అజ్మీర సాంబయ్య, ముకిడె ప్రభాకర్, గోసంగి పురుషోత్తం, ఏవో దామోదర్‌రెడ్డి, సిబ్బంది సుధాకర్, శివయ్య, సాంబరాజు పాల్గొన్నారు.

# రేలకుంట పంచాయతీలో అధికారుల చర్యలేవి

**-సర్పంచ్ పై వార్డు మెంబర్ ఫిర్యాదు**

**-అధికారుల పట్టింపు లేకపోవడంతో అంబేద్కర్‌కు వినతి**

**-విచారణ పత్రాలను ఉన్నతాధికారులకు అందించాం**

**-మండల పంచాయతీ అధికారి రవి**

నల్లబెల్లి,మే 16, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ నిధులలో అవకతక్కలు జరిగాయని ఇటీవల వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రేలకుంటలో జరిగిన సంఘటనకు సర్పంచి పై జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు



చేయగా దీనిపై అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం లేదని నిరసన వ్యక్తం చేస్తూ గ్రామానికి చెందిన 10వ వార్డు సభ్యురాలు నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు శనివారం వినతి పత్రాన్ని అందజేసి తన నిరసనను తెలియజేసింది. ఈ సందర్భంగా రేలకుంట వార్డు సభ్యురాలు రమ మాట్లాడుతూ గత నెల 15 రోజుల క్రితం పంచాయితీ నిధుల అక్రమంగా సర్పంచ్ విడుదల చేసి ఆ నిధులను సర్పంచ్ భర్త ఎకౌంట్లోకి బదిలీ చేయడంపై అధికారులకు



ఫిర్యాదు చేశామని ఆమె గుర్తు చేశారు. దీనిపై జిల్లా పంచాయతీ అధికారి ఆదేశానుసారము మండల పంచాయతీ అధికారి రవి గత నెల 23 ఏప్రిల్ 2026 రోజు విచారణ చేపట్టి దానికి సంబంధించిన వివరాలను తెలియజేయకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మేము సమాచార హక్కు చట్టం ద్వారా సుమారు 25 రోజుల క్రితం సమాచారాన్ని సేకరించేందుకు దరఖాస్తు చేసుకున్న ఇప్పటివరకు సమాచారం ఇవ్వకుండా దాటవేస్తూ ఉండడం బాధాకరమన్నారు. దీనిపై మండల పంచాయతీ అధికారిని పలుమార్లు అడిగినప్పటికీ జిల్లా అధికారులు ఇస్తారు అని పేర్కొనడంతో సంబంధిత జిల్లా అధికారుల దగ్గరికి వెళ్లినప్పటికీ వారు సైతం మండల పంచాయతీ అధికారి ఇస్తాడని అధికారులు చెప్పులు అరిగేలా తిప్పుకుంటున్నారని ఫిర్యాదు దారి వార్డు సభ్యురాలు రమ ఆవేదన వ్యక్తం చేసింది. రాజ్యాంగం కల్పించిన సమాచార హక్కు సామాన్యులకు అందుబాటులో లేదని భావించి తమకు న్యాయం జరిగి అక్రమాలకు పాల్పడిన వ్యక్తులను శిక్షించాలని కోరుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించినట్లు ఆమె తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఈ నిధుల దుర్వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి దోషులను శిక్షించాలని ఆమె అధికారులను కోరారు.

**-విచారణలో వెల్లడైన విషయాలను ఉన్నతాధికారులకు సమర్పించాము...**

మండలంలోని రేలకుంట గ్రామపంచాయతీ నిధులలో సర్పంచ్ ద్వారా దుర్వినియోగం జరిగిందని గత నెలలో జిల్లా పంచాయతీ అధికారికి స్థానిక వార్డు సభ్యురాలు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశానుసారము గత నెల 23వ తేదీన రేలకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టామని విచారణలో వెల్లడైన విషయాలను రాతపూర్వకంగా సంబంధిత జిల్లా అధికారులకు నాడే



సమర్పించడం జరిగిందని నల్లబెల్లి మండల పంచాయతీ అధికారి పసరగొండ రవి పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారము వారు తీసుకునే చర్యలపై మేము సహకరిస్తామని అదేవిధంగా సమాచార హక్కు చట్టం ద్వారా ఫిర్యాదు సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశానుసారమే మేము చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. విచారణలో వెల్లడైన విషయాలను ఉన్నతాధికారులకు సమర్పిస్తామే తప్ప ఫిర్యాదుదారుకు మేము నేరుగా ఇవ్వడం జరగదని ఉన్నతాధికారుల సూచన మేరకే ఇస్తామని ఆయన తెలిపారు.

## సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలి



దుగ్గొండి, మే 16, ప్రభాతవార్త

ఈ వేసవిలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో శనివారం ఉపకేంద్రం సిబ్బందితో మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉంటుందన్నారు. ప్రజలు వడదెబ్బ తగలకుండా అవగాహన పరచాలన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## అడవిరంగపురం సబ్‌స్టేషన్‌కు ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్ ప్రారంభం

దుగ్గొండి, మే 16, ప్రభాతవార్త



ఉప్పరపల్లి నుండి అడవిరంగపురం సబ్‌స్టేషన్ (ఎస్ఎస్) వరకు నూతనంగా ఏర్పాటు చేసిన 33రేజు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఫీడర్‌ను శనివారం విద్యుత్ శాఖ అధికారులుప్రారంభించారు. వరంగల్ ఆపరేషన్స్ సూపరింటెండింగ్ ఇంజనీర్ డి. ఆనందం పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ కన్స్ట్రక్షన్ డీఈ హర్జినాయక్, నర్సంపేట ఆపరేషన్స్ డీఈ తిరుపతి, వరంగల్ కన్స్ట్రక్షన్ ఏడీఈ జానకీరామ్, నర్సంపేట ఆపరేషన్స్ ఏడీఈ లక్ష్మణ్, నెక్కొండ ఆపరేషన్స్ ఏడీఈ శ్రీధర్, నర్సంపేట రూరల్ ఆపరేషన్స్ ఏడీఈ రాజేష్, కన్స్ట్రక్షన్ ఏఈ రాజశేఖర్, గిర్నిబావి ఆపరేషన్స్ ఏఈ ప్రత్యూషలతో పాటు ఓఅండ్ఎం సిబ్బంది పాల్గొన్నారు. ఈ నూతన ప్రత్యామ్నాయ లైన్ అందుబాటులోకి రావడం వల్ల అడవిరంగపురం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా మరింత మెరుగవుతుందని, సాంకేతిక అంతరాయాలు తగ్గి వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ అందుతుందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# సమ్మర్ క్యాంపులతో విద్యార్థుల సామార్థం పెంపొందుతుంది

దుగ్గొండి, మే 16, ప్రభాతవార్త

సమ్మర్ క్యాంపుతో విద్యార్థుల సామార్థ్యం పెంపొందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం నాటికి సమ్మర్ క్యాంపు ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు, పాటలు, డ్రాయింగ్, చేతిరాత, వాలిబాల్, క్యారం, కబడ్డీ ఆటలు, సాంస్కృక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పిల్లలు



తిరగకుండా సమ్మర్ క్యాంపుతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. విద్యార్థుల ఆటల పాటల ద్వారా మేథోశక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కే.అహ్మద్, గుండెకారి రవికుమార్, ఇన్‌స్పెక్టర్ నాగరాజు కుమారస్వామి ు పాల్గొన్నారు.

# ఈనెల 24 రాష్ట్రవ్యాప్త బంద్ పోస్టర్ విడుదల

**చేసిన జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్**

భూపాలపల్లి టౌన్, మే 16, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 20, 2026న నిర్వహించనున్న దేశవ్యాప్త కెమిస్టుల బంద్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (తి.వీదిదీ) పిలుపు మేరకు జరుగుతున్న ఈ బంద్ కేవలం వ్యాపార ప్రయోజనాల కోసమే కాకుండా ప్రజారోగ్య పరిరక్షణ, చట్టబద్ధమైన ఔషధ పంపిణీ వ్యవస్థ రక్షణ, నకిలీ మరియు అక్రమ మందుల విక్రయాల నివారణ కోసం



చేపట్టిన ప్రజాహిత ఉద్యమమని తెలిపారు. ప్రస్తుతం ఆన్‌లైన్ వేదికల ద్వారా నియంత్రణలేని ఔషధ విక్రయాలు, నకిలీ ప్రిస్క్రిప్షన్లు, వైద్యుల పర్యవేక్షణ లేకుండా మందుల సరఫరా, షెడ్యూల్ బీ, బీ1 మరియు శ్రీ మందుల అక్రమ విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మే 20న నిర్వహించనున్న దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న కెమిస్టులు, డ్రగ్గిస్టులు, మెడికల్ షాపుల యజమానులు మరియు ఫార్మసీ రంగానికి చెందిన ప్రతీ ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజలందరూ ఈ బంద్‌కు సహకరించి ప్రజారోగ్య పరిరక్షణకు తమ వంతు మద్దతు అందించాలని కోరారు."ఫార్మసీ వ్యాపార గౌరవాన్ని కాపాడుదాం – ప్రజారోగ్యాన్ని రక్షి ద్దాం" అనే నినాదంతో ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు వంగర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పీచర రామకృష్ణ రావు, కోశాధికారి బండారి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కూచన కిషన్ ప్రసాద్, బండి రాములు, గాజుల శరత్, అనసూరి గణేష్, పెంట సదానందం, నవీన్, సంతోష్, కిరణ్ పాల్గొన్నారు.




## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డీఆర్డీవో పీడీ బాలకృష్ణ**

గణపురం, మే 16, ప్రభాతవార్త



గణపురం రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి సకాలంలో చెల్లింపులు చేయాలని డీఆర్డీవో పీడీ బాలకృష్ణ అన్నారు. శనివారం గణపురం, జంగుపల్లె, పరశురాంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. లారీలు, గన్నీ బ్యాగుల కొరత తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అలాగే కాంటాలైన ధాన్యాన్ని త్వరితగతిన కేటాయించిన మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామకృష్ణ ప్రసాద్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళ లో భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ పూజలు...!!

గణపురం, మే 16, ప్రభాతవార్త



గణపురం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శనివారం అమావాస్య పర్వదిన సందర్భంగా భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా సాంస్కృతిక ఉత్సవం

గణపురం, మే 16, ప్రభాతవార్త



గణపురం మండల కేంద్రంలోని పీఎంసీ ఆదర్శ మోడల్ పాఠశాలలో విద్యా వారోత్సవాల్లో భాగంగా శనివారం కళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాలు అనే అంశంపై ఘనంగా సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహించారు. జిల్లా స్థాయి నుంచి వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుతూ అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి ఎం. రాజేందర్, సిఎంఓ రమేష్, ఏఎంఓ విజయపాల్ రెడ్డి, టీజీఎంఎస్ ప్రిన్సిపల్ తిరుపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి ఎం. రాజేందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో కేవలం పాఠ్య పుస్తక పరిజ్ఞానమే కాకుండా సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలు, సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నాయన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

## పేద ప్రజలపై అధిక భారం మోపిన కేంద్ర ప్రభుత్వం

**పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**

భూపాలపల్లి టౌన్, మే 16, ప్రభాతవార్త :



పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజలపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెను భారం మోపిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆరోపించారు. శనివారం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల తగ్గించాలని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్ వద్ద పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గింపు కోసం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర మోడీ ప్రభుత్వం రోజురోజుకు ధరలను పెంచి పేద ప్రజలపై అధిక భారం మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడం వలన నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో పాటు రవాణా చార్జీలు కూడా పెరుగుతాయని, దీంతో పేద ప్రజలు ఇబ్బందుల పాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలెండర్ల ధరలను రూ. 993 పెంచడంతో రూ.3100కు చేరుకున్నదని, గృహ అవసరాల గ్యాస్ సిలెండర్ పై రూ.50 పెంచడం, అలాగే పెట్రోల్, డీజీల్ మీద లీటరు రూ. 3, పెంచడం జరిగిందని, దీంతో ప్రజల మీద మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ఉందని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా పెంచిన పెట్రోల్, డీజీల్, గ్యాస్ సిలెండర్ ధరల వలన నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరిగి ప్రజలపై ఆర్థిక భారాలు పడతాయని అన్నారు. అమెరికా ఇరాన్ యుద్ధం వలన భారతదేశానికి ఎలాంటి ప్రమాదం లేదని, చమురు, గ్యాస్ నిల్వాలు ఉన్నాయని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతున్నట్లని దుయ్యబట్టారు. వాహనదారులను, పేద ప్రజలను కేంద్ర ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తుందని విమర్శించారు. పేద ప్రజలపై అధిక భారం మోపి దోచుకోవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమా అని ప్రశ్నించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మోటపలుకుల రమేష్, జి. సుధాకర్ రెడ్డి, సొతుకు ప్రవీణ్ కుమార్, క్యాథరాజు సతీష్, మాతంగి రామచందర్, వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్, ఎండి జాఫర్, గోలి లావణ్య, పీక రవి, గడ్డం స్వరూప, పొన్నగంటి లావణ్య, పల్లెల రజిత, పెద్దమామల సంధ్య, మట్టి నాగమణి, మేంద్రపు సుభద్ర, తిరుపతమ్మ, గంప రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును వెంటనే పాస్ చేయాలి

**టీపీసీసీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆంగోత్ సుగుణ**

**కాటారంలో ఘనంగా ప్రారంభమైన కాంగ్రెస్ పోస్ట్ కార్డ్ ఉద్యమం**

కాటారం, మే 16, ప్రభాతవార్త



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళా బిల్లును పార్లమెంట్‌లో వెంటనే ప్రవేశపెట్టి, చట్టసభల్లో మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించేలా పాస్ చేయాలని టీపీసీసీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంగోత్ సుగుణ డిమాండ్ చేశారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపులో భాగంగా, మహిళా బిల్లు ఆమోదం పొందాలనే ప్రధాన ఉద్దేశంతో చేపట్టిన ప్రతిష్టాత్మక పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల కూడా పాల్గొని ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆంగోత్ సుగుణ, పంతకాని తిరుమల కలిసి కాటారంతో పాటు దుబ్బగూడెం, గంటగూడెం, మరియు జీయర్ వాడ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇండ్ల వద్ద ఉన్న మహిళలందరినీ వ్యక్తిగతంగా కలిసి, వారికి పోస్ట్ కార్డులను అందజేశారు. మహిళా బిల్లును తక్షణమే ఆమోదించాలనే డిమాండ్‌తో కూడిన ఈ పోస్ట్ కార్డులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చేరేలా పోస్ట్ ఆఫీస్ ద్వారా పంపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఆంగోత్ సుగుణ మాట్లాడుతూ..ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మహిళా బిల్లు పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ఉదాసీనత వల్లే ఇన్నేళ్లుగా బిల్లు పార్లమెంట్‌లో నలుగుతోందే తప్ప పాస్ కావడం లేదని విమర్శించారు. ఆకాశంలో సగం, భూమిలో సగం, సృష్టికి మూలమైన మహిళలను బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా చిన్నచూపు చూస్తోంది అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో మహిళా లోకమంతా ఏకమై తగిన గుణపాఠం చెప్పాలని ఆమె గట్టిగా పిలుపునిచ్చారు. ఈ వినూత్న పోస్ట్ కార్డ్ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా నాయకురాళ్లు దొంగిరి లక్ష్మి ్మ, బీరెల్లి సమ్మక్క, జీయర్ రజిత, కొండగోర్ల సమ్మక్క, శ్రీలతతో పాటు స్థానిక మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మానుకోటను డెంగ్యూ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

-జిల్లా వైద్యాధికారి రవిరాథోడ్

మహబూబాబాద్ టౌన్,మే16,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాను డెంగ్యూ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదామని మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. శనివారం డెంగ్యూ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి నెహ్రూ సెంటర్ వరకు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ యేడాది డెంగీ నిర్మూలన దినోత్సవ నినాదాన్ని యునైట్ ఆక్ట్ ఎలిమినేట్‌గా నిర్ణయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ



మానవ ప్రేరేపిత వ్యాధి అని దోమల వృద్ధికి అనుకూలమైన పరిస్థితులను మనమలే సృష్టిస్తున్నారని డెంగ్యూను తరిమికొట్టాలంటే దోమల నియంత్రణను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. దోమలు వృద్ధిచెందకుండా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. డెంగీ వ్యాధికి ఇప్పటి వరకు కచ్చితమైన ఔషదం, టీకా అందుబాటులో లేదని డెంగీ సోకిన వారిని కుట్టిన దోమలు ఇతరులను కాటే వేసినప్పుడు ఈ వ్యాధి మరోకరికి వ్యాప్తి చెందుతుందని డెంగీ వ్యాధి సోకిన వారు తప్పనిసరిగా దోమ తెరల్లోనే నిద్రించాలన్నారు. తదితర జాగ్రత్తలను క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య స ఇబ్బంది వాడవాడలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ రెడ్డి, కొప్పు ప్రసాద్, వాల్య, పురుషోత్తం, గోపిచంద్, తోట శ్రీనివాస్, ఫహీముద్దిన్, రమేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంగలతో జర భద్రం..!

-సీఐ రవీందర్

బయ్యారం,మే16,ప్రభాతవార్త:



వేసవి సెలవులు కావడంతో చాలా మంది సొంతూర్లకు, విహార యాత్రలు, తీర్థయాత్రలకు వెళ్లే సమయంలో ఇదే అదునుగా దొంగలు రెచ్చిపోతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉంటే దొంగతనాలు అరికట్టవచ్చని గార్ల,బయ్యారం సీఐ రవీందర్ పేర్కొంటున్నారు. ఈ విషయమై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆరు బయట, బిల్డింగ్‌పై నిద్రించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. బయట నిద్రించే సమయంలో బంగారు ఆభరణాలు ధరించవద్దని, ఇంటికి తాళాలు వేసుకోవాలన్నారు. ఇంట్లో పడుకున్నా కిటికీలు తెరిచి ఉన్న వైపు నిద్రించవద్దని వీలైతే ఇంటి ఆవరణలో పెంపుడు కుక్కలు కట్టేయాలని, ఇంట్లో ఎదైనా శబ్దం, అలికిడి వినిపించినా వెంటనే అప్రమత్తమవ్వాలన్నారు. ఊరికి వెళ్లే సందర్భంలో అనుమానాస్పద వాహనాల్లో ప్రయాణం చేయరాదని, దూర ప్రాంతాలకు వెళ్లే వారు ఇంటి చిరునామ, ఫోన్ నంబర్లను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఇవ్వాలన్నారు. అనుమానితులు కనిపిస్తు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంట్లోని బంగారు నగలు, నగదును బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని, పోలీస్ స్టేషన్ నెంబరు దగ్గర ఉంచుకోవాలన్నారు. వేసవిలో చోరిల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తే దొంగతనాలు జరుగకుండా నివారించవచ్చని సీఐ రవీందర్ తెలిపారు.

## ఉచిత న్యాయ సహాయంపై అవగాహన సదస్సు

మహబూబాబాద్ రూరల్,మే16,ప్రభాతవార్త: జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని నడివాడ గ్రామంలో ఉచిత న్యాయ సహాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న సీనియర్ న్యాయవాది చెన్న మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామస్థులకు చట్టపరమైన హక్కులు, ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేసుకోవడం, కోర్టు ఫీజుల మినహాయింపు వంటి సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.రాజ్‌కృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న రైతుల కోసం ప్రవేశపెట్టిన ఋణమార్పిడి పథకంపై అవగాహన కల్పించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సివిల్, రాజీకి వీలున్న క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో త్వరగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. చట్టపరమైన సలహాలు, సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100ను సంప్రదించవాలన్నారు. ఈ సదస్సులో గ్రామ సర్పంచ్ మైదాం విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.




## జనగణన అధికారులకు ఈ వివరాలు చెప్పకండి

-తహశీల్దారు నాగరాజు

బయ్యారం,మే16,ప్రభాతవార్త:



జనగణన కొనసాగుతున్న తరుణంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ రెవెన్యూ శాఖ మీ సమాచారం, హక్కు, మీ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని తహశీల్దారు నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జనగణన అధికారులకు ఎట్టి పరిస్థితుల్లో ఈ వివరాలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రత్యేక జాబితా విడుదల చేస్తూ ఇలాంటి వివరాలు అడిగినా, బలవంతం చేసినా వారిపై పిర్యాదు చెయొచ్చన్నారు. రెండు దశల్లో జనగణన జరుగనుండగా తొలిదశలో ఇండ్ల జాబితా, ఇండ్ల గణన 2026 మేలో చేపట్టారు. రెండో దశలో 2027ఫిబ్రవరిలో జనాభా గణన చేయనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ఇంటింటికీ తిరిగి వివరాలు నమోదు చేస్తున్నారు. ఇళ్లు, కుటుంబ సభ్యులు, వారి మద్య సంబందం ఇలాంటి వివరాలతో పాటు సౌకర్యాలపైనా వివరాలు నమోదు చేసుకోనున్నారు. కాగా ఇదే అదునుగా కొందరు సైబర్ నేరగాళ్లు జనాభా లెక్కల పేరిట వ్యక్తిగత వివరాలు అడిగి తెలుసుకునే ప్రమాదం లేకపోలేదని ఈ నేపథ్యంలో మండల రెవెన్యూ శాఖ ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తహశీల్దారు తెలిపారు. వ్యక్తిగత, ఆర్థిక వ్యవహారాలు, బ్యాంకు ఖాతాలు ఎట్టి పరిస్థితుల్లో చెప్పొద్దని స్పష్టం చేశారు. రెవెన్యూశాఖ జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఆధార్‌కార్డు నెంబర్, పాన్‌కార్డు నెంబర్, బ్యాంకు ఖాతా వివరాలు, డెబిట్ కార్డు వివరాలు, క్రెడిట్‌కార్డు వివరాలు, పిన్, సీవివి, ఓటీపీలు, పాస్‌వర్డ్ షేర్ చేయొద్దని స్పష్టం చేశారు. వ్యక్తిగత, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ జనగణన అధికారులకు ఇవ్వొద్దని సూచిస్తూ ఏదైనా పిర్యాదు చేయాలంటే మండల తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చని లేదా రెవెన్యూ శాఖ హెల్ప్‌లైన్ నెంబర్ 040-23456789 సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## అక్రమ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలంపాట

మహబూబాబాద్ టౌన్,మే16,ప్రభాతవార్త:



సారాయి, బెల్లం, అక్రమ రవాణా చేస్తూ వలు కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను ఈ నెల 19న ఉదయం 11గంటలకు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో బహిరంగ వేలంపాటు నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వరంగల్ డిప్యూటి కమిషనర్ అంజన్‌రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ ఆదేశాల మేరకు నిర్వహించే వేలంపాటలో పాల్గొనే వారు ముందుగా వాహన ధరలో 50శాతం డిపాజిట్ చేయాలన్నారు. వేలంపాటలో వచ్చిన వాహనాన్ని తీసుకొని యెడల అట్టి వారి డిపాజిట్ జప్తు చేయబడుతుందన్నారు. వేలం పాటలో వాహనం తీసుకున్న వారు అదే రోజు జిఎస్టితో కలిపి మొత్తం ధర చెల్లించాలన్నారు. వేలంపాటలో పాల్గొనే వారు ధరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించాలని సూచించారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఈ నెల 26,27తేదీల్లో బాడ్మింటన్ ఎంపిక పోటీలు

మహబూబాబాద్ టౌన్,మే16,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26,27 తేదీల్లో ఎంపిక పోటీలు ఉంటాయని అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎం.జితేందర్ రెడ్డి, డాక్టర్ కొమ్ము రాజేందర్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపిక క్రీడలు గిరిజన భవన్‌లో జరుగుతాయని ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ క్రీడలు 11,13,15,17,19 సంవత్సరాల వయసు గల స్త్రీ, పురుష విభాగాల్లో పోటీలు ఉంటాయని, 11,13 సంవత్సరాల విభాగంలో పాల్గొనే వారు సింగిల్స్ ఎంట్రీ ఫీజు రూ.600, డబుల్స్‌కు రూ.800 చెల్లించాలని, 15,17,19 సంవత్సరాల విభాగంలో సింగిల్స్ వారు రూ.800, డబుల్స్‌కు రూ.వెయ్యి ఫీజు చెల్లించాలన్నారు. ఈ నెల 24 వరకు ఎంట్రీలు పంపాలని, పూర్తి వివరాలకు డాక్టర్ కొమ్ము రాజేందర్ 9885160230, కె.సతీష్ 8008204197 సంప్రదించాలన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు అర్థరహితం

బయ్యారం,మే16,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాయని బిజెపి పార్టీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆయన కుమారుడు భగీరథ్ విషయంలో రెండు పార్టీలు చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితం అన్నారు. కాంగ్రెస్ అంటేనే రెడ్ల పార్టీ అని, బీఆర్ఎస్ దొరల పార్టీ అని బీజెపి మాత్రం బిసి, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచే పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. ఒక బిసి నాయకునిగా ఎదిగి కేంద్రం మంత్రి అయిన బండి సంజయ్‌పై ఓర్వలేక ఈ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. చట్టానికి ఎవరు చుట్టం కాదని తప్పు ఎవరు చేసినా తప్పేనని తన కొడుకు దోషిగా తేలితే శిక్షకు అర్హుడని స్వయంగా బండి సంజయ్ బహిటంగా ప్రకటించినా ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదం అన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం చేకూర్చాలి

గార్ల,మే16,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఉద్యమకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ భూక్య నాగేశ్వర రావు ప్రభుత్వాన్ని కోరారు. మండలకేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల ఎంపికకై కమిటీ వేసినందున రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారి త్యాగాలు వృధా కాకుండా అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ కోల కుమార్‌గౌడ్, గార్ల వర్కింగ్ ప్రసిడెంట్ పిల్లల మద్రివీరస్వామి, విద్యాసాగర్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

***కాజీపేట్ మండల్ మే16(ప్రభాతవార్త)***

వ్యవసాయ కళాశాల, వరంగల్ వారు ఖాజీపేట వ్యవసాయ శాఖ వారి సహకారంతో రానున్న వానాకాలం సాగుకై మెరుగైన సాగు పద్ధతులపైఅవగాహన,కల్పించేందుకు "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు " అను కార్యక్రమాన్ని తరాలపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా



ప్రొఫెసర్ డా.ఎన్.కిషోర్ కుమార్ మాట్లాడుతూ వరిలో కొత్త రకాలు,నేరుగా వెళ్లజల్లే పద్ధతి యూరియా వాడకాన్ని తగ్గించమని చెబుతూ పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని వివరించారు నేలల్లోనీ సారం పెంచుకోవడానికి సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వాడకం ద్వారా చేయవచ్చని అవగాహన కల్పించారు. రైతాంగాన్ని ప్రధాన పంట వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలతో పంట మార్పిడి చేయవలసిందిగా కోరారు. అలాగే ఖాజీపేట మండల వ్యవసాయ అధికారి,సంతోష్ మాట్లాడుతూ వ్యవసాయ రసాయనాల వాడకం తగ్గించుకోవడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ఆర్గానిక్ ఫార్మింగ్ యొక్క ప్రాముఖ్య తను వివరించారు. అనంతరం వ్యవసాయ కళాశాల మృతిక,శాస్త్రసహా,ఉపాధ్యాయులు డా.సీ.హెచ్.రవళి మాట్లాడుతూ ప్రతీ రైతు కచ్చితంగా భూసార పరీక్షలు చేయించుకొని దానికి అనుగుణంగా ఎరువులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ,అధికారి,శ్వేత,వ్యవసాయ కళాశాల విద్యార్థులు పృధ్వి, తరాలపల్లి గ్రామానికి చెందిన పలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కమలాపూర్ కేజీబీవీ ఇంటర్ స్టేట్ టాపర్‌కు క్యాష్ ప్రైజ్.

***కమలాపూర్ కేజీబీవీ మెరుపు:***

స్టేట్ టాపర్ దివ్యకు రూ.25 వేల పురస్కారంకమలాపూర్: ప్రభాతవార్త. కమలాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని సి.హెచ్.దివ్య 1000 మార్కులకు 991 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచింది. ఈ ఘనత సాధించిన దివ్యకు 'ప్రజా పాలన ప్రగతి పాలన' కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, ఎంపీ కె.కేశవరావు చేతుల మీదుగా రూ.25 వేల నగదు పురస్కారం అందజేశారు.ఈ సందర్భంగా కేజీబీవీ కళాశాల ప్రిన్సిపాల్ అర్చన, అధ్యాపక బృందం దివ్యను ఘనంగా అభినందించారు. ప్రిన్సిపాల్ అర్చన మాట్లాడుతూ దివ్య క్రమశిక్షణకు, పట్టుదలకు మారుపేరు అని, కష్టపడి చదివితే ఏ లక్ష్యమైనా సాధ్యమని నిరూపించిందని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థిని అయినా తన ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో మన కేజీబీవీ పేరును నిలబెట్టడం గర్వకారణమని అన్నారు. ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ప్రతిరోజూ సాధన చేసే దివ్య నేటి విద్యార్థినులకు స్ఫూర్తిదాయకమని, ఈ విజయం వెనుక దివ్య తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల కృషి ఉందని తెలిపారు. భవిష్యత్తులో దివ్య దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని ఆమె ఆకాంక్షి ంచారు. దివ్య విజయం కేజీబీవీలో చదివే వందలాది బాలికలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రిన్సిపాల్ అర్చన పేర్కొన్నారు.




## కళాశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

***నెల్లికుదురు, మే 16 ప్రభాతవార్త :***

మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఉపేందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మే 13 నుంచి 25 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారుఎంపికైన విద్యార్థుల జాబితాను మే 27న ప్రకటించి, మే 28 నుంచి 30 వరకు ధృవపత్రాల పరిశీలనతో పాటు ప్రవేశ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు.కళాశాలలో ఎంపీసీ, బైపిసి , సీఈసీ , ఏసీఈ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఏసీఈ గ్రూపులో అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులు బోధించబడతాయని పేర్కొన్నారు. పదో తరగతిలో సాధించిన మెరిట్ ఆధారంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. బాలికల కోసం 100 మంది విద్యార్థినులకు ఉచిత హాస్టల్ సదుపాయం ఉందని జిల్లాలో ఏ ప్రాంతానికి చెందిన విద్యార్థులైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మెరిట్ ప్రకారం ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## ఆయిల్ పామ్,ఉద్యాన పంటల సాగు లాభదాయకం

### జిల్లా అధికారి జినుగు మరియన్న

***నెల్లికుదురు మే 16 ప్రభాతవార్త :***

ఆయిల్ పామ్, ఉద్యాన, కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ మొదలైన మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగు వల్ల రైతుకు అధిక లాభం చేకూరుతుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న రైతులకు సూచించారు శనివారం మండల కేంద్రంలో మహిళా



రైతు పి సరస్వతి వ్యవసాయ క్షేత్రంలో నూతన రైతులకు మల్బరీ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పుట్టగొడుగులు, తేనెటీగల పెంపకం పంటల మార్పిడి మల్బరీ సాగు ద్వారా ఎకరానికి రెండు లక్షల రూపాయల ఆదాయం వస్తుందన్నారు యువత స్వయం ఉపాధి కొరకు ప్రభుత్వం ద్వారా రూ" 5 లక్షల వరకు రాయితీ పొందవచ్చని మల్బరీ సాగు ద్వారా సంవత్సరానికి 6 నుండి 8 పంటలు తీసుకుని రెండు లక్షలకు పైగా ఆదాయం పొందవచ్చు అని రైతులకు తెలిపారు. ఈ పంటకు ఎలాంటి ఎరువులు, పురుగు మందులు అవసరం లేని. దళారిలు లేని పంట అని. జనగాం, తిరుమలగిరి ప్రభుత్వ మార్కెట్లలో కొనుగోలు జరుగుతుందన్నారు. ఈ పంట సాగుకు కేంద్ర సిల్క్ బోర్డు ద్వారా ఒక యూనిట్ కు 5 లక్షలకు పైగా మొక్కలపై, షెడ్డు నిర్మాణానికి, నిర్వహణకు రాయితీ ఇస్తుందని డిమాండ్ ఉన్న మల్బరీ, ఆయిల్ పామ్, కూరగాయలు, కంది, పెసర, మినుము, బొబ్బర, మునగ, ఆకు కూరలు, ప్రొద్దు తిరుగుడు, నువ్వులు, ఆవాలు, కుసుమలు, పండ్లు, పూలు, పుట్టగొడుగులు, తేనె ఇతర మార్కెట్ డిమాండ్ ఉన్న వాటిని, సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ అధికారి రాజయ్య, బొల్లు అశోక్, దొంతుల హరీష్, రైతులు జనార్ధన్, సలుగు రంగయ్య, రాజకుమార్, అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా ఎన్నికైన అల్లాడి కరుణాకర్

***రాయపర్తి ప్రభాతవార్త మే 16***



రాయపర్తి మండలం గన్నారం గ్రామానికి చెందిన అల్లాడి కర్ణాకర్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని అల్లాడి కరుణాకర్ తెలియజేశారు పార్టీ నాపై ఉంచిన బాధ్యతను నమ్మకాన్ని బాధ్యతగా కొనసాగిస్తూపార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు గన్నారం గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు చిట్టి ఎల్లేష్, జన్నారం గ్రామం సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## పెట్రోల్ ధరల పెంపును నిరసిస్తూ సిపిఎం రాస్తారోకో

***నెల్లికుదురు మే 16ప్రభాతవార్త :***

పెట్రోల్,డీజిల్ ధరల పెంపుకు నిరసనగా మండల కేంద్రంలో తొర్రూరు, మహబూబాబాద్ ప్రధాన రహదారిపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు మాట్లాడుతూ కేంద్రం పెట్రోలు డీజిల్



ధరలు పెంచడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు లీటర్ కు మూడు రూపాయలు పెంచడం వల్ల ఇప్పటికే శ్రామిక ప్రజలపై మరిన్ని భారాలు పడతాయని అంతర్జాతీయంగా పెట్రో ధరలు హెచ్చుతగ్గులకు లోనైనప్పుడు ఆ భారాన్ని తక్షణమే సామాన్య ప్రజల పైకి నెట్టాలని చూడడం సరికాదన్నారు రవాణా ఖర్చులపై ప్రతికూల ప్రభావం చూపడమే కాకుండా నిత్యవసర వస్తువులు వ్యవసాయ ఉత్పత్తులు ప్రాథమిక సేవల ధరలు పెరుగుదలతో సహా ఆర్థిక వ్యవస్థ అంతటా ఇవి గొలుసుకట్టు ప్రభావాన్ని ప్రేరేపించడం ఖాయమని అన్నారు. ఈ ధరల పెంపు వల్ల ఆటో డ్రైవర్లు రవాణా కార్మికులు ప్రజా బాగస్వామ్య రవాణా పై ఆధారపడిన లక్షలాది మందిని నేరుగా ప్రభావితం చేస్తుందన్నారు పెట్రోల్ డీజిల్ దరల పెంపును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భూక్య బిక్షపతి,బండ వెంకన్న, ఇసంపెల్లి ఐలేష్,సురేష్, ఉప్పలయ్య, పూజారి రవి, సంపత్, బిక్షపతి,హరీష్, మహేందర్,శేఖర్, శ్రీను, నరేష్, ఐలయ్య, బి ఐలయ్య పాల్గొన్నారు

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి భూమిపూజా

***ప్రభుత్వ వార్తా, 16, హనుమకొండ టౌన్ :***

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణను ఆనుకుని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.( టీయూడబ్ల్యూజే, ఐజేయు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కే విరాహత్ అలీ, రాంనారాయణ లు రాజ్యాంగ నిర్మాత విగ్రహావిష్కరణ కోసం భూమి పూజ నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు సొంత డబ్బులతో విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు.త్వరలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పెద్దఎత్తున ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర బాధ్యులు కంకణాల సంతోష్, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, కార్యదర్శి తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రెటరీ, పొడికొట్టి విష్ణువర్ధన్, ఎండీ నయీంపాషా యూనియన్ నాయకులు, జర్నలిస్టులు, పాల్గొన్నారు.



# యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

## వ్యక్తిగత జాగ్రత్తలే నివారణ మార్గాలు

## వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్.

*హసన్ పర్తి, మే 16, ప్రభాతవార్త.*

రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల అలవాటు, సైబర్ క్రైమ్ నేరాలను పూర్తిగా నివారించాలంటే వ్యక్తిగత జాగ్రత్తలే ప్రధానమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపాడు. శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన పోలీస్ జాగృతి బృందం చే నిర్వహించిన అవగాహన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపి




మాట్లాడుతూ సమాజంలో వ్యక్తుల యొక్క నిరక్ష్యం వలన జరుగుతున్న ప్రమాదాలు చిన్నచిన్న జాగ్రత్తల వలన నివారించవచ్చని పేర్కొన్నాడు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెంట్, సీట్ బెల్ట్, సరైన మార్గంలో ప్రయాణం, అధిక వేగం వంటి వాటిని పాటించినట్లయితే మన ప్రాణంతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా కాపాడవచ్చు అని సూచించాడు. అదేవిధంగా మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా పిల్లలను తల్లిదండ్రులు నిశితంగా గమనిస్తూ ఉండాలని, ఒకవేళ ఏదైనా ప్రమాదం కనిపించినట్లయితే వెంటనే 100 కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపాడు. సైబర్ నేరాలను నివారించడంలో ప్రజలు అత్యాశలకు పోకుండా ఏది ఉచితంగా రాదని గ్రహించాలని, పరిచయం లేని వ్యక్తులకు ఓటిపి, మొబైల్స్, ఏటీఎం కార్డ్స్, క్రెడిట్ కార్డ్స్ ఇవ్వకూడదని తెలిపాడు. విద్యార్థి దశలో ఉన్న యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు పిల్లలతో కొంత సమయం కేటాయించి, వారితో స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పు కోవాలని సూచించాడు. అంతకుముందు డిసిపి ధారా కవిత, ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి లో మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న చైన్ స్నాకింగ్, దొంగతనాలు, డ్రగ్స్ కు అలవాటు పడిన వ్యక్తులు చేసే పనులపై వివరంగా ప్రజలకు తెలిపారు. పోలీస్ జాగృతి కళాబృందం చే ప్రదర్శింపబడిన నాటికలు, పాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి. మత్తు పదార్థాలు తీసుకున్న వ్యక్తుల యొక్క లక్షణాలపై మానసిక వైద్యులు డాక్టర్ ప్రహసిత్, ప్రశాంత్ లు సవివరంగా ప్రజలకు వివరించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర స్థాయి మార్కుల సాధించిన విద్యార్థులను, పాఠశాల విద్యార్థులను సిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపి సన్ ప్రీత్ సింగ్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులకు, ప్రజాప్రతినిధులకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామ ప్రజలు సైతం సహకరించాలని కోరాడు. హసన్ పర్తి పోలీస్ ఇన్స్పెక్టర్ ఆకునూరి మహేందర్, ఎస్సైలు దేవేందర్, రవి, సుజిత్ రెడ్డి ల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య, ఎస్ బి ఎ సి పి జితేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# కాజీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

*కాజిపేట్ మండల్ మే16(ప్రభాతవార్త)*

కాజీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కాజిపేట్ జె.శ్యాంసుందర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎటువంటి సివిల్ వివాదాలు గానీ, క్రిమినల్ కార్యకలాపాలు గానీ చేయకుండా ఉండాలని కఠినంగా హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి కేసుల్లో పాల్గొన్నట్లు గుర్తించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని వారికి తెలియజేశారు. ప్రజలలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని సూచించారు.

# అంబులెన్స్‌ల తనిఖీ

*గూడూరు, మే 16, ప్రభాతవార్త*

గూడూరు మండలంలో నిర్వహిస్తున్న 108, 102 అంబులెన్స్‌లను ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్, జిల్లా మేనేజర్ బత్తిని మహేష్‌లు శనివారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అంబులెన్స్ సిబ్బంది నిర్వహిస్తున్న వివిధ రికార్డులను పరిశీలించారు. అంబులెన్స్‌ల నిర్వహణ గురించి సిబ్బంది హనుమంతు, సుప్రియ, అనిల్, ప్రశాంత్, మహబూబ్‌పాషా, అనిల్‌లకు పలు సూచనలు చేసారు. సమాచారం అందిన వెంటనే స్పందించి అత్యవసర సేవలను అందించాలని తెలిపారు.

# బస్సును ఢీ కొట్టిన మరో బస్సు

## తృటిలో తప్పిన ప్రమాదం

*గూడూరు, మే 16, ప్రభాతవార్త*

ముందు వెళుతున్న ఆర్టీసి బస్సును వెనుక నుండి మరో బస్సు ఢీకొట్టిన సంఘటన గూడూరులో శనివారం జరిగింది. అయితే ఈ సంఘటనలో




ముందు బస్సు వెనక భాగంలో ఉన్న అద్దం పగిలి పోయింది. వెనక సీట్లలో కూర్చున్న ప్రయాణీకులకు ఎలాంటి ప్రమాదం జరగపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. హన్మకొండ నుండి భద్రాచలం వెళుతున్న వరంగల్-1 డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్‌ను గూడూరు బస్టాండ్‌కు సమీపంలో పోలీస్‌స్టేషన్ క్రాస్‌రోడ్డు వద్ద నర్సంపేట నుండి మహబూబాబాద్ వెళుతున్న పల్లెవెలుగు బస్సు వెనక నుండి ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఎక్స్‌ప్రెస్ బస్సు వెనక వైపు ఉన్న అద్దం పూర్తిగా పగిలిపోయింది. దీంతో ఎక్స్‌ప్రెస్ బస్సులోని ప్రయాణీకులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. ఈ ప్రమాద సంఘటనలో ప్రయాణీకులకు ఎవరికి ఏమీ కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అదే వెనకాల వస్తున్న బస్సు వేగం ఎక్కువగా ఉండి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని పలువురు అభిప్రాయపడ్డారు. రెండు బస్సులను బస్టాండ్‌లో ఆపి ప్రయాణీకులను వేరే బస్సుల్లో తరలించారు.

# గ్రామ రక్షక దళాలు ఏర్పాటు చేసుకోవాలి

*గూడూరు, మే 16, ప్రభాతవార్త*



గ్రామాల్లో దొంగలు ప్రవేశించకుండా ఆయా గ్రామాల యువకులు గ్రామ రక్షక దళంగా ఏర్పడి రాత్రి వేళల్లో గస్తీ తిరగాలని గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి కోరారు. ఇటీవల బంగారం ధరలు పెరిగిన నేపథ్యంలో దొంగలు గ్రామాలలో సంచరిస్తూ ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని బంగారు ఆభరణాల దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు తమ బంగారు ఆభరణాలను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, ఉక్కపోతకు రాత్రివేళ బయట పడుకునే వారు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పద స్థితిలో లేదా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. గ్రామాలలోని ముఖ్య కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు గ్రామస్తులు ముందుకు రావాలన్నారు. దొంగల సంచారంపై ప్రజలకు అవగాహన కల్పించి జాగ్రత్తలు పాటించే విధంగా చూడాలన్నారు.






# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*కేసముద్రం, మే 16, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎటురోజు నాగేంద్ర చారి భార్య ధనమ్మ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించగా ఆ కుటుంబానికి సమ్మిగౌడ్



ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 75 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యురాలు పలుస పద్మ వెంకన్న. తండా సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకన్న,అడప రమేష్, నాలాగుర్తి ఉప్పలయ్య, కంది పాపయ్య, సత్యనారాయణ చారి, కట్ల పాపయ్య, కోమాకుల రమేష్, కంది సుధాకర్, మంద విక్రమ్,తండ రామయ్య, తండా శ్రీనివాస్, పబ్బతి సారంగం, గంట రవి, శివ పాల్గొన్నారు

# ఆరు బయట నిద్రించేవారు జాగ్రత్త :

## ఎస్ఐ రాజకుమార్

*కొత్తగూడ మే 16 ప్రభాత వార్త :*

మండల ప్రజలకు స్థానిక పోలీసులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుత వేసవి తీవ్రత దృష్ట్యా రాత్రి వేళల్లో ఇళ్ల బయట నిద్రించే వారు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.ముఖ్యంగా మహిళలు మెడలో విలువైన బంగారు ఆభరణాలు ధరించి ఆరుబయట పడుకోవద్దని హెచ్చరించారు. గాఢనిద్రలో ఉన్న సమయంలో దొంగలు వాటిని లాక్కెళ్లే ప్రమాదం ఉందని, ఆ క్రమంలో ప్రాణాలు కోల్పోయే అవకాశం కూడా ఉంటుందని అన్నారు.గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే, వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.



# విరబూసిన 'మే' పూల అందాలు

*గూడూరు, మే 16, ప్రభాతవార్త*

అందంగా కనిపించే పూలంటే ఇష్టపడని వారు ఉండరు. మనం నిత్యం చూసే రకరకాల పూలు సీజనల్ వారీగా మనకు దర్శనమిస్తుంటాయి. ప్రధానంగా ఇళ్ల లోగిళ్లలో అందాలు విరజిమ్మే విధంగా ఎన్నో రకాల పూల చెట్లు పెట్టుకొని ఆనందించడం మనకు అలవాటు. ఇళ్లకు వచ్చే అతిథులు, బంధువులను ఆకర్షించే విధంగా కూడా వీటిని తీర్చిదిద్దుతుంటారు. అలాంటి పూలల్లో అరుదైన పూలు కూడా ఉంటాయి. ఆకులు, కొమ్మలు లేకుండా పూచే పూలు మనకు విస్మయం కలిగిస్తాయి. అవే మే మాసంలో వికసించే పూలు. మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన పొగాకు వెంకన్న ఇంట్లో ఉన్న పూల మొక్కల మధ్య ఈ మే మాసం పూలు మనకు కనిపిస్తాయి. అందంగా వికసించి కనువిందు చేస్తున్న ఈ పూలు ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తున్నాయి. సంవత్సరం మొత్తంలో ఒక మే మాసంలోనే ఈ పూలు పూస్తాయి. అందుకే వీటిని మే పూలు అని పిలుస్తారు.



# డీజీపీ సి.వి. ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ సంకీర్త్

## శాంతిభద్రతలు, కాళేశ్వరం పుష్కరాల బందోబస్తుపై చర్చించిన అధికారులు

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ) సి.వి. ఆనంద్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) సిరిశెట్టి సంకీర్త్ శనివారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా డీజీపీకి ఎస్పీ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు సంబంధించిన పలు కీలక అంశాలు చర్చకు వచినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రస్తుత శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఎస్పీ డీజీపీకి వివరించారు. ముఖ్యంగా రానున్న కాళేశ్వరం పుష్కరాల బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేకంగా చర్చించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పరంగా పోలీస్ శాఖ చేపడుతున్న ముందస్తు ప్రత్యేక చర్యల ప్రణాళికను ఎస్పీ ఈ సందర్భంగా డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా పోలీసులు కనబరుస్తున్న పనితీరుపై డీజీపీ సి.వి. ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భూపాలపల్లి పోలీసులు తీసుకుంటున్న శ్రద్ధను ఆయన అభినందించారు. ఇదే ఉత్సాహంతో ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌కు డీజీపీ సూచించారు.

# బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :

ఫీజు రియంబర్స్మెంట్ చెల్లింపు విషయంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మరొకసారి బీసీవిద్యార్థులకు అన్యాయం చేసే ప్రయత్నాలు చేస్తుందని బిసిజాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు విమర్శించారు. ఈఏపిసెఈటి లో (ఎంసెట్)10వేల లోపు ర్యాంకువచ్చిన బీసీ విద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం పూర్తి ఫీజురియంబర్స్మెంట్ చెల్లిస్తుందని, అలాగే ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చేసే బీసీవిద్యార్థులకు ఇచ్చే ఫీజురియంబర్స్మెంట్‌పై కూడా ప్రభుత్వం అనేక రకాలుగా ఆంక్షలు పెడుతుంది కానీ శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తూ ఎలాంటి ఆంక్షలు లేకుండా బీసీవిద్యార్థులకి కూడా పూర్తిఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని హామీఇచ్చిందన్నారు. కానీ ప్రభుత్వం తనహామీని నిలబెట్టుకోకుండా పదివేలలోపు ర్యాంకుని 20వేలకి పెంచాలనే ప్రతిపాదనలు సిద్ధం చేయటాన్ని చూస్తుంటే



మరొకసారి బీసీవిద్యార్థులను ప్రభుత్వం మోసం చేస్తుందనే అభిప్రాయం కలుగుతుందన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో హామీఇచ్చిన మేరకు బీసీ విద్యార్థులకు కూడా ఎలాంటిఆంక్షలు లేకుండా ప్రభుత్వమే పూర్తి ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వమే బిసి విద్యార్థులకు పూర్తి ఫీజురియంబర్స్మెంట్ చెల్లించే విధంగా బీసీ ప్రజా ప్రతినిధులు మంత్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

# కేయూ కె-హబ్‌కు ప్రభుత్వ సంపూర్ణ మద్దతు

ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రూసా 2.0 నోడల్‌అధికారి ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డితో కలిసి శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కె-హబ్, హైదరాబాద్‌లోని టి-హబ్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం (ఎంఓయు) గురించి వైస్‌చాన్సలర్ మంత్రికి వివరించారు.



అలాగే జూలై 2026లో కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి హ్యాకథాన్‌కు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సమర్పించారు. హ్యాకథాన్ కార్యక్రమాన్ని స్వయంగా ప్రారంభించేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించారు. తెలంగాణ యువతలో ఆవిష్కరణ, ఇంక్యుబేషన్, స్టార్టప్ సంస్కృతి, పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి కాకతీయ విశ్వవిద్యాలయం చేపడుతున్న కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని హామీఇచ్చారు. హైదరాబాద్ తర్వాత రెండోస్థాయి నగరాలలో స్టార్టప్ కార్యకలాపాలకు వరంగల్ కేంద్రంగా ఎదగాలని, కాకతీయ విశ్వవిద్యాలయం కె-హబ్ తెలంగాణలో ఆవిష్కరణలు, ఉద్యమితకు ప్రముఖకేంద్రంగా రూపుదిద్దుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

# విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి..!

ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యావారోత్సవాల సందర్భంగా కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో విమెన్ హూ ఇన్‌స్పైర్-గర్ల్స్ బాస్‌వర్క్‌షాప్" అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జూమ్‌వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో నాయకత్వలక్షణాలు, ఆత్మవిశ్వాసం, వృత్తిఅభివృద్ధి, వ్యక్తిత్వ వికాసంపట్ల అవగాహన కల్పించడంపై ప్రధానంగా దృష్టిసారించారు. కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాల మహిళావిభాగ సమన్వయకర్త, గణితశాస్త్ర విభాగ సహాయ ఆచార్యురాలు డాక్టర్ టి.శ్రీలక్ష్మీ ప్రారంభించారు. ప్రధాన వక్తలుగా పాల్గొన్న లాంచ్‌గర్ల్స్ సంస్థ ప్రోగ్రామ్ డెవలప్‌మెంట్



మేనేజర్ అనామిక సురేష్, డిజిటల్ ప్రోగ్రామ్ మేనేజర్ షాలిని సెంథిల్ మహిళా సాధికారత, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఉపాధిఅవకాశాలు, విజయసాధనలో విద్యయొక్క ప్రాధాన్యత వంటి అంశాలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. విద్యార్థినులు తమపై నమ్మకంపెంచు కోవాలని, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. లాంచ్ గర్ల్స్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ అనుషిలా ఛటర్జీ తన జీవిత అనుభవాలను విద్యార్థినులతో పంచుకున్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి విద్యార్థినులు కష్టపడి చదవాలని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ప్రోత్సహించారు. సమాజంలో బలమైన నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

# రాష్ట్ర మంత్రి పొంగులేటిని కలసిన సునావత్ రాధ

మహబూబాబాద్ రూరల్,మే16,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా సునావత్ రాధ ఇటీవల ఎన్నిక కాగా శనివారం తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్‌లోని మంత్రి క్వార్టర్స్‌లో ఎంపి పోరిక బలరాంనాయక్‌తో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె వెంట విజయ్, బీరెల్లి రజినికుమార్‌లు ఉన్నారు.

# నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం సద్వినియోగం చేసుకోవాలి

చిన్నగూడూరు,మే16,ప్రభాతవార్త:



ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం(ఎన్ఎఫ్‌బిఎస్)అనే పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సుజాత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే ఈ పథకం దరఖాస్తు పరిశీలన వంటి ప్రక్రియను మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన కుటుంబాలు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యావారోత్సవాల సందర్భంగా శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఆరో రోజు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ, ఈనెల 11నుంచి 17 వరకు రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యావారోత్సవాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాంఅధికారులు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవడంతోపాటు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు గ్రామీణవృత్తి నైపుణ్యాలను తెలుసుకోవాలని సూచించారు. సమయపాలనతో ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసంనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య కె.రాజేందర్, ఆచార్య నరసింహాచారి, డా.నరేందర్, డా.వెంకటేశ్వర్లు, డా.సీతారాం, సీనియర్ వాలంటీర్ శివతోపాటు ప్రోగ్రాం అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన

ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాల సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, సుబేదారిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ కళాశాల గ్రంథాలయం సంయుక్త ఆధ్వర్యంలో పుస్తకప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్.ఎం.రెహ్మాన్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎస్.శ్రీదేవి కలిసి కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థుల దైనందిన జీవితంలో పుస్తకాల అవసరం ఎంతో ముఖ్యమని తెలిపారు. కళాశాల గ్రంథపాలకులు కె.నరసయ్య కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు ఆనందం వ్యక్తంచేసి విద్యార్థులను అభినందించారు. అలాగే పుస్తకాల ప్రాముఖ్యత గ్రంథాలయ వినియోగంపై అవగాహన కల్పించారు. ఇతర గ్రంథాలయ సిబ్బంది సభ్యులు కూడా విద్యార్థులతో కలిసి చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.